
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



అన్నమయ్య

జిల్లా వార్తలు

5

ఆదివారం 18 మే 2025

● కడప గడపలో నిర్వహించేందుకు టీడీపీ కసరత్తు
● జగన్ అడ్డాలో భారీ స్థాయి సక్సెస్‌కు ప్రణాళిక
● ఐదు లక్షల మందితో బహిరంగసభకు ప్లాన్
● నేడు ఐదుగురు మంత్రుల రాక
● ఇప్పటికే జిల్లాకు చేరుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రతిష్ఠాత్మకంగా మహానాడు

రాయలసీమ నడిబొడ్డు.. మాజీ సీఎం వైఎస్ కుటుంబ సభ్యులు ఇది మా గడ్డ అని చెప్పుకునే కడప గడపలో ఈసారి మూడురోజుల పాటు పసుపు పండుగను నిర్వహించనున్నారు. నిన్న జరిగిన ఎన్నికల్లో కూటమికి ఉమ్మడి జిల్లా జనం జైకొట్టారు. ఈ నేపథ్యంలో కడప గడ్డలో మహానాడును చరిత్రలో నిలిచిపోయేలా నభూతోనభవిష్యత్ అనేలా నిర్వహించాలని టీడీపీ భావిస్తోంది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లను ముమ్మరం చేస్తూ వచ్చింది. 5 లక్షల మందితో బహిరంగసభను నిర్వహించి అదుర్స్ అనిపించాలని ముందుకు సాగుతోంది. అదే సమయంలో మహానాడు నిర్వహణతో కడప జిల్లాకు లబ్ధి చేకూరుతుందనే ఆశ జిల్లావాసులలో ఉంది.

(కడప-ఆంధ్రజ్యోతి): కడప నగర శివారులో సుమారు 120 ఎకరాలు ఉన్న పబ్బాపురం లేఅవుట్‌లో మహానాడు నిర్వహిస్తున్నారు. వేదికకు సంబంధించి పనులు చకచకా సాగుతున్నాయి. పాకిస్థాన్‌తో యుద్ధం కారణంగా కొద్దిరోజులు మహానాడు నిర్వహణపై సందిగ్ధం ఏర్పడింది. మూడురోజులా రెండురోజులా, ఒక్కరోజుకు కుదిస్తారా అనే సందేహం నెలకొంది. అయితే యుద్ధం ముగిసిపోవడంతో మహానాడు మూడురోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు. కడపలో నిర్వహించే మహానాడును సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేశ్ చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

రెండురోజుల క్రితమే అమరావతిలో మహానాడు ఏర్పాట్లపై జిల్లా నేతలతో చర్చించారు. మహానాడు సక్సెస్ కోసం మంత్రులు, ఇతర టీడీపీ నేతలతో కలిసి కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. వీరంతా కోఆర్డినేషన్‌తో మహానాడును సక్సెస్ చేయనున్నారు. ఇందులో భాగంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏపీఐఐసీ చైర్మన్ రాజు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి తదితరులు శనివారం కడపకు వచ్చారు. వీరు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి, జమ్మలమడుగు ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి, టీడీపీ నేతలతో కలసి మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు. రెండురోజుల పాటు నిర్వహించే ప్లీనరీ సభావేదిక, బహిరంగ సభ వేదిక, వీఐపీల గ్యారేజీలు, సీఎం చంద్రబాబునాయుడు బస, రక్తదానశిబిరం, ఎగ్జిబిషన్, ఫుడ్‌కోర్టు తదితర వాటిని ఎక్కడ ఏర్పాటు చేయాలనేదానిని పరిశీలించారు. శనివారం సాయంత్రానికి ప్రాంగణంలో ఉన్న చెట్లను ఇతర వాటిని తొలగించి చదను చేశారు.



మహానాడు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నేతలు

ఇక ప్లీనరీ, బహిరంగసభ, గ్యాలరీలు ఇతర వాటి పనులు చేపట్టనున్నారు.

జగన్ గడ్డలో సక్సెస్ కోసం

మాజీ సీఎం జగన్ సొంత జిల్లాలో నిర్వహించే మహానాడును టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎన్నికల దృష్ట్యా గత ఏడాది మహానాడు నిర్వహించలేదు. అంతకు ముందు నిర్వహించిన మహానాడుకు జగన్ ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించింది. ఇప్పుడు టీడీపీ అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలో జగన్ అడ్డాలో నిర్వహించే బహిరంగసభను కనీవినీ ఎరుగని రీతిలో సక్సెస్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీని దెబ్బకొట్టాలని నిర్ణయించింది. చివరిరోజున ఐదులక్షల మందితో బహిరంగసభ నిర్వహించనున్నారు. అయితే ఇప్పటిదాకా జిల్లా టీడీపీలో సరైన సమన్వయంలేదు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. గ్రూపు తగాదాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో మహానాడు సక్సెస్ కోసమే స్టేట్ టీంలోని కీలకనేతలను అధిష్ఠానం బరిలోకి దించింది. ఆదివారం సాయంత్రం మహానాడు జరిగే ప్రాంగణంలోనే సమావేశం నిర్వహించనుంది. ఇందుకోసం జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత, హోంమంత్రి అనిత, మంత్రులు నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సీఎం ప్రోగ్రాం కన్వీనర్ వెంకటేశ్ రానున్నారు. ఇప్పటికే టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, పట్టాభి వచ్చారు. వీరంతా కలిసి సమావేశం నిర్వహించి కమిటీలను ప్రకటించనున్నారు.

పార్కింగ్ కోసం 300 ఎకరాలు

మహానాడు నేపథ్యంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. టీడీపీ నిర్వహించే మహానాడు పబ్బాపురంలో రింగురోడ్డును ఆనుకునే ఉంది. అందుకే ఈ ప్రాంతంలో మహానాడు ట్రాఫిక్ లేకుండా చూసేందుకు పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అటు రాయచోటిరోడ్డు, ఇటు కర్నూలు రోడ్డు, పులివెందుల రోడ్డు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల్లో వాహన పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు.

నేటి నుంచి హార్సిలీహిల్స్‌లో

ఏనుగు మల్లమ్మ జాతర

బి.కొత్తకోట, మే 17 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలంలోని పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌పై వెలసిన ఏనుగుమల్లమ్మ జాతర మహోత్సవం నేటి నుంచి మూడురోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సుప్రభాతసేవతో మొదలై గణపతిపూజ, కంకణధారణ, ధ్వజస్తంభపూజ, పసుపునీళ్ల అభిషేకం, మహామంగళహారతి అనంతరం సాయంత్రం 6 గంటలకు అశ్వవాహనంపై అమ్మవారిని ఊరేగిస్తారు. 19న ఉదయం విశేషపూజలు, అభిషేకం, 20న ప్రత్యేక పూజలతో పాటు కోటావూరు, బయప్పగారిపల్లె గ్రామాల నుంచి భక్తులు జ్యోతులు, బోనాలతో మొక్కులు తీర్చుకుంటారు. రాత్రికి చెక్కభజనలు, హంసవాహనంపై ఏనుగుమల్లమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిడుగుపడి ఇద్దరు మృతి



మృతి చెందిన ఖాదర్‌వల్లీ, కిట్టన్న

కురబలకోట, మే 17 (ఆంధ్రజ్యోతి): అంగళ్లలో పిడుగు పడి ఇద్దరు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. మదనపల్లె పట్టణం జగన్ కాలనీకి చెందిన ఖాదర్‌వలీ (41) మండలంలోని అంగళ్లు టమోటా మార్కెట్‌లో ఒక మండీలో పనిచేస్తున్నాడు. అలాగే నందిరెడ్డిగారిపల్లె పంచాయతీ తుంగావారిపల్లెకు చెందిన కిట్టన్న (58) టీ తాగడానికి అంగళ్లు మార్కెట్ సమీపంలో టీ దుకాణం వద్దకు వచ్చాడు. శనివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. అదేసమయంలో టమోటా మండీ సమీపంలో పిడుగుపడింది. దీంతో మార్కెట్ పక్కన చెట్టు పక్కన లారీకి లోడ్ చేయిస్తున్న ఖాదర్‌వల్లీ, కిట్టన్న(60) అక్కడిక్కడే కిందపడిపోయారు. వారిని ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించగా అప్పటికే మృతి చెందారు.

ఈతకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి



రాకేష్ మృత దేహం



రాకేష్ కోసం బావిలో గాలిస్తున్న పీలేరు అగ్నిమాపక సిబ్బంది



రాకేష్ (ఫైల్)

కలికిరి, మే 17 (ఆంధ్రజ్యోతి): ఈత కోసం బావిలో దూకిన ఇంజనీరింగ్ విద్యార్థి నీటిలో మునిగి మృతి చెందాడు. కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న చింతా రాకేష్ (18) శనివారం ఐదుగురు స్నేహితులతో కలసి నగ్రావాండ్లపల్లెలోని వ్యవసాయ బావి వద్దకు ఈతకు వెళ్లాడు. మిగిలిన వారికి ఈత రాకపోవడంతో వారు గట్టుపైనే ఉండిపోగా రాకేష్ మాత్రం బావిలోకి డైవ్ చేశాడు. దీంతో బావి అడుగున ఉన్న పూడికలో చిక్కుకుపోయాడు. ఎంతసేపటికీ అతను బయటికి రాకపోవడంతో మిగిలిన విద్యార్థులు కళాశాల సిబ్బందికి విషయం తెలియజేశారు. వారు సమాచారం అందించడంతో స్థానిక పోలీసులు పీలేరు అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈలోగా వైస్ ప్రిన్సిపాల్ త్యాగరాజన్, హాస్టల్ ఇన్‌చార్జి రమణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాదాపు రెండు గంటలపాటు శ్రమించి బావి అడుగున బురదలో కూరుకుపోయిన రాకేష్ మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడిది విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పెంట గ్రామం. రాకేష్ కుటుంబీకులకు సమాచారం అందజేసిన అనంతరం మృతదేహాన్ని కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి సూచనల మేరకు హెచ్‌సీ మదన మోహన్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండేళ్లలో ఇది రెండో ఘటన

జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఈతకు వెళ్లి వ్యృత్యువాత పడటం ఇది రెండోసారి. 2023 ఏప్రిల్ 7న మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థి కల్లూరు బాలాజీ (18) సహచర విద్యార్థులతో కలిసి ఇదే గ్రామ సమీపంలోని కొత్త చెరువులో ఈత కోసం దిగి నీటిలో మునిగి చనిపోయాడు. బాలాజీ స్వగ్రామం అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలం సాలిపేట పులపత్తూరు గ్రామం. అప్పుడు 11 మందితో కలిసి వెళ్లిన బాలాజీ ఈత రాకపోవడంతో గట్టునే ఉండిపోయాడు. అయితే సహచరులంతా కేరింతలు కొడుతుండటంతో తాను కూడా నీళ్లలోకి నడుచుకుంటూ వెళ్లి లోతైన గుంతలో మునిగి చనిపోయాడు.

చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

● స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్రలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి ఎస్ఎన్ కాలనీలో మొక్కలు నాటి నీరు పోస్తున్న మంత్రి మండిపల్లి, చిత్రంలో కలెక్టర్ శ్రీధర్

రాయచోటిటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): రాయచోటి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్ది పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలోని ప్రతి ఒక్కరూ వారి ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. పట్టణంలోని దుకాణదారులు వెస్ట్ మెటీరియల్‌ను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చెత్తకుండీల్లో మాత్రమే వేయాలన్నారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ వద్ద వాహనదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గ్రీన్‌షెడ్ నెట్‌ను మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. అలాగే స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అబ్బవరంలో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టిని ప్రారంభించారు. చెన్నముక్కపల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. కొత్తపేట రావవారపురంలో వైద్యశిబిరం నిర్వహించి వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. మాసాపేటలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. మనం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 ఆక్సిజన్ అంబులెన్స్‌లు, ఒక ఐసీయూ వెంటిలేటర్ అంబులెన్స్, 2 రథాలు, 8 ఫ్రీజర్ బాక్సులను మంత్రి ప్రారంభించి మనం సేవా సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి గుణశేఖర్‌పిళ్లై, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, టీడీపీ జిల్లా కార్యదర్శి మట్లి శ్రీనివాసులునాయుడు, జిల్లా మైనార్టీ కార్యదర్శి వతన్‌నిస్సార్, టీడీపీ నాయకులు సంజీవరెడ్డి, రవీంద్రారెడ్డి, ఎస్ఎండీ రఫీ, మాజీ సర్పంచ్ బసయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళను మోసగించిన సైబర్ నేరగాళ్లు

● రూ.64 వేలు కాజేసినట్టు బాధితురాలు వెల్లడి

బి.కొత్తకోట, మే 17 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళకు మాయమాటలు చెప్పి రూ.64 వేలు కాజేసిన ఉదంతం శనివారం బి.కొత్తకోటలో వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు షబ్రీన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని బీసీ కాలనీలో ఉంటున్న షంషీర్ భార్య షబ్రీన్‌కు కొన్ని రోజుల క్రితం ఓ నెంబరు నుంచి ఫోన్ వచ్చింది. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదు మీ బ్యాంకు ఖాతాకు జమ అవుతోందా లేదా అని అడిగారు. ఈ ఏడాది ఇంకా జమ కాలేదని ఆమె బదులిచ్చింది. అకౌంట్‌ను అప్డేట్ చేసుకోవాలని, అకౌంట్‌లో డబ్బు లేకుంటే అప్డేట్ అవ్వదని మొదటి విడతగా రూ.4 వేలు వేయించుకున్నారు. అప్పటి నుంచి పలుమార్లు ఫోన్ చేసి పథకాలను ఒక్కొక్కటిగా అప్డేట్ చేస్తున్నామని, మీ అకౌంట్‌ను లింకు చేస్తున్నామని చెప్పి రూ.64 వేలు ఖాతాకు జమ చేయించారు. అడిగినపుడు ఓటీపీలు చెప్పాలంటూ ఫోన్‌లో చెప్పించుకున్నారు. అకౌంట్‌లోని నగదును మాయం చేశారు. చివరికి ఆ నెంబర్ పనిచేయకపోవడం, తమ బ్యాంకు అకౌంట్‌లో డబ్బు మాయం కావడంతో బాధిత దంపతులు సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అడుగడుగునా అడ్డంకి...

● మదనపల్లెలో హనుమాన్ శోభాయాత్రలో ఉద్రిక్తత
● యాత్రను అడ్డుకుని పోలీసుల లాఠీచార్జ్
● స్కూటర్ ర్యాలీకి అనుమతి లేదన్న ఎస్పీ
● హిందూ చైతన్య వేదిక సభ్యులు, భక్తుల నిరసన





ర్యాలీని ప్రారంభిస్తున్న స్వామీజీ, హిందూసంఘాల నేతలు, శోభాయాత్రను అడ్డుకుని లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

మదనపల్లె అర్బన్, మే 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో శనివారం జరిగిన హనుమాన్ శోభాయాత్రను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. ఏటా నిర్వహిస్తున్న మార్గంలో అనుమతి లేదని, తాము సూచించిన మార్గంలోనే వెళ్లాలని ఆంక్షలు పెట్టడంతో వివాదానికి, పట్టణంలో ఉద్రిక్తతకు దారితీసింది. ఈ క్రమంలో నిర్వాహకులు, పోలీసుల మధ్య వాదోపవాదాలు చోటు చేసుకోవడంతో చివరకు పోలీసులు లాఠీచార్జి చేశారు. విషయం తెలుసుకున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, స్థానిక డీఎస్పీ మహేంద్రలు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. హిందూ చైతన్యవేదిక అయిదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ, హిందూ ఐక్యవేదిక సంఘాలు శనివారం మదనపల్లెలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. ఈనెల 22న హనుమాన్ జయంతి కూడా ఉండటంతో ముందస్తుగా ఈ శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయం నుంచి సాయంత్రం 4 గంటలకు స్కూటర్ ర్యాలీ ప్రారంభించారు. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమతి తీసుకున్న మార్గంలోనే ర్యాలీ చేయాలని, అందులోనూ హెల్మెట్ ధరించి చేయాలని సూచించారు. అనంతరం ర్యాలీ ప్రారంభం కాగానే, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పోలీసులు స్కూటర్ ర్యాలీని అడ్డుకున్నారు. అప్పటికే కొందరు ముందుకు వెళ్లగా వారిని కూడా నీరుగట్టువారిపల్లెలోని మాయాబజార్‌లో అడ్డుకున్నారు. దీంతో రెండుచోట్లా పోలీసులు, హిందూ సంఘాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పటికే అక్కడి నుంచి గొల్లపల్లె సర్కిల్ మీదుగా టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్న ర్యాలీని అక్కడా అడ్డుకున్నారు. దీంతో హిందూసంఘాల నేతలు, కార్యకర్తలు అక్కడే పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్కడే ఉన్న వన్‌టౌన్ సీఐ ఎరిసావలి లాఠీచార్జి మొదలు పెట్టడంతో వివాదం మరింత పెద్దదైంది. వెంటనే అక్కడి ఆందోళనకారులను పోలీసులు డీఎస్పీ కార్యాలయానికి తరలించారు.

ఈ విషయం పట్టణంలో దావానలంలా వ్యాపించడంతో పట్టణంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అక్కడికి చేరుకున్న ప్రజలను పోలీసులు అడ్డుకుని చెదరగొట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బండి బాలాజీ మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రతి ఏడాది హనుమాన్ శోభాయాత్రతో పాటు స్కూటర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక సొసైటీ కాలనీ రామాలయం నుంచి యాత్ర ప్రారంభమై కదిరి రోడ్డు, నీరుగట్టువారిపల్లె, గొల్లపల్లె బైపాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, సీటీఎం రోడ్డు, చిత్తూరు బస్టాండ్, నెహ్రూబజార్, అప్పారావువీధి, బెంగళూరు బస్టాండ్ మీదుగా తిరిగి సొసైటీకాలనీ రామాలయం చేరుకుంటామన్నారు. కానీ ఈ ఏడాది మాత్రం వారం రోజుల క్రితమే ర్యాలీకి అనుమతి ఇవ్వాలని పోలీసులకు కోరామన్నారు. అయితే శనివారం ఉదయం అనుమతి లేదని నిర్వాహకుల సెల్‌ఫోన్‌లకు మెసేజ్ పంపారని తెలిపారు. కదిరి రోడ్డులోని టిప్పుసుల్తాన్, బెంగళూరు బస్టాండు ఏరియాలలో వెళ్లొద్దని పోలీసులు చెప్పడంపై హిందూ సంఘాల నాయకులు మండిపడ్డారు. ఇదిలావుండగా, హనుమాన్ శోభాయాత్ర ప్రారంభానికి ముందు అక్కడి సమావేశంలో ముఖ్య అతిథిగా అనంతపురం జిల్లా బ్రహ్మంగారిమఠం విరజానందస్వామీజీ ప్రసంగించారు. భారతీయ మహిళల జోలికి వస్తే ఏమి జరుగుతుందో ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌కు చెప్పారన్నారు. హిందువులు జాగృతిగా ఉండి ఐకమత్యంతో మెలగాలన్నారు. యాత్ర కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక బండి బాలాజీ, జనసేన నేత రామ్‌దాస్‌చౌదరి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లె ప్రశాంత్, బండి ఆనంద్, బండిభాను, పూల నాగరాజ బర్నేపల్లె రవికుమార్, జర్మనీరాజు, వరదారెడ్డి, నారథరెడ్డి, బీజేపీ రూరల్ అధ్యక్షుడు రామిరెడ్డిగారిపల్లె వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈ విషయమై డీఎస్పీ కె.మహేందర్ మాట్లాడుతూ పోలీసులు అనుమతి ఇచ్చిన రూట్‌లో కాకుండా మరోమార్గంలో శోభాయాత్ర వెళ్లడంతో అడ్డుకున్నాము. దీంతో ఆందోళనకు పూనుకోవడంతో అడ్డుకుని చెదరగొట్టాము. ఎక్కడా లాఠీచార్జీ చేయలేదని తెలిపారు. ఈ ఘటనలకు సంబంధించి 10 మందిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.



ఆందోళనకారులను చెదరగొడుతున్న పోలీసులు



రెండు రాష్ట్రాలను కలిపే రహదారిపై నీలినీడలు

- దశాబ్దాలుగా పాపాఘ్నిపై వంతెన నిర్మాణానికి గ్రహణం
- వంతెన నిర్మిస్తే ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు కొత్త మార్గం
- కడప-బెంగళూరుకు తగ్గనున్న 60 కిలోమీటర్ల దూరం

ములకలచెరువు, మే 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలతో పాటు రాయలసీమ పరిధిలోని మూడు జిల్లాలను దగ్గర చేసే రహదారిపై నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణం చేపడితే కడప-బెంగళూరుకు కొత్తమార్గం ఏర్పడుతుంది. అయితే వంతెన నిర్మాణానికి దశాబ్దాలుగా గ్రహణం పట్టుకుంది. రాయలసీమలోని అన్నమయ్య, కడప, శ్రీసత్యసాయి జిల్లాల సరిహద్దు గ్రామాల ప్రజల స్వప్నం కలగా మిగిలిపోయింది. వంతెన నిర్మాణం దశాబ్దాల నుంచి ప్రతిపాదనల దశలోనే ఉండిపోయింది. వంతెన నిర్మాణం పూర్తి చేసి ఇరువైపులా కిలోమీటరు రోడ్డు వేస్తే కొత్త మార్గం ఏర్పడి కడప-బెంగళూరుకు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ములకలచెరువు మండలం కాలవపల్లె సమీపంలో పాపాఘ్ని నది కాలువ ప్రవహిస్తోంది. కాలువకు ఇరువైపులా అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల సరిహద్దులు ఉన్నాయి. అలాగే ఇరువైపులా తారు రోడ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్గంలో ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వర్షాకాలంలో కాలువ అధికంగా ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఈ నదిపై వంతెన నిర్మాణం చేపట్టి ఇరువైపులా కిలోమీటరు మేర తారు రోడ్డు వేస్తే కొత్త మార్గం ఏర్పడుతుంది. ప్రస్తుతం బెంగళూరు నుంచి కడపకు వెళ్లేందుకు మదనపల్లె, రాయచోటి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పాపాఘ్నిపై వంతెన నిర్మిస్తే బెంగళూరు నుంచి చింతామణి, బి.కొత్తకోట, ములకలచెరువు, కాలువపల్లె, సత్యసాయి జిల్లా పెడబల్లి, గాలివీడు, రాయచోటి మీదుగా కడపకు కొత్త మార్గం ఏర్పడుతుంది. ఈ మార్గం వల్ల బెంగళూరు-కడపకు 60 కిలోమీటర్ల దూరం తగ్గి విలువైన ఇంధనం, సమయం ఆదా అవుతుంది. ములకలచెరువు, బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం మండలాల ప్రజలు శ్రీసత్యసాయి జిల్లాలోని ఎన్‌పీ కుంట, గాండ్లపెంట, అన్నమయ్య జిల్లాలోని పెడబల్లి, గాలివీడు, రాయచోటి, కడప ప్రాంతాలకు వెళ్లేందుకు అతి దగ్గర మార్గం ఏర్పడుతుంది. కాలువపల్లె నుంచి నది దాటితే అర కిలోమీటరు దూరంలోనే పెడబల్లి రోడ్డుకు చేరుకోవచ్చు. శ్రీసత్యసాయి జిల్లాలోని తిమ్మమ్మమర్రిమాను వెళ్లేందుకు కాలువపల్లె పంచాయతీలోని గ్రామాల ప్రజలు నది దాటి వెళితే ఎనిమిది కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంది. ఇక్కడి నుంచి తిమ్మమ్మమర్రిమానుకు బస్సులో వెళ్లాలంటే ములకలచెరువు మీదుగా మూడు బస్సులు మారి 50 కిలోమీటర్ల వెళ్లాల్సి వస్తోంది. 1996లో రూ.5 లక్షలతో పాపాఘ్నిపై నిర్మించిన కాజ్‌వే నెల రోజుల వ్యవధిలోనే వరదలకు కొట్టుకుపోయింది. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న వంతెనను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు మాట ఇచ్చి అమలు చేయడం మరిచారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన పాపాఘ్ని వంతెన నిర్మాణానికి చొరవ తీసుకోవాలని మూడు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.



కాలువపల్లె సమీపంలోని పాపాఘ్ని నదిపై వంతెన నిర్మించాల్సిన ప్రదేశం

కూటమి ప్రభుత్వంపై ఆశలు


ములకలచెరువు మండలం కాలుపల్లె సమీపంలోని పాపాఘ్నిపై వంతెన నిర్మాణానికి ఇక్కడి ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్నోమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోయింది.

వైసీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణం గురించి పట్టించుకున్న పాపానపోలేదని పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వంతెన నిర్మాణం చేపడితే అత్యంత మారుమూల ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.



పాపాఘ్ని కాలువకు అర కిలోమీటరు దూరంలో ఉన్న పెడబల్లి రోడ్డు

రెండు రాష్ట్రాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది



పాపాఘ్నిపై వంతెన నిర్మాస్తే ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది. మూడు జిల్లాల సరిహద్దు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కర్ణాటక రాష్ట్రం నుంచి అన్నమయ్య, శ్రీసత్యసాయి, కడప జిల్లాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది. కడప నుంచి బెంగళూరుకు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఎందుకో తెలియదు గానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

-కమ్మల సిద్దప్ప, కాయలవారిపల్లె, కాలువపల్లె పంచాయతీ

అత్యంత వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి



పాపాఘ్నిపై వంతెన నిర్మిస్తే అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. రోడ్డుకు ఇరువైపులా కిలోమీటరు మేర తారు రోడ్డు వేస్తే చాలు కొత్త మార్గం ఏర్పడుతుంది. ఈ ప్రాంతం వారికి శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాలకు వెళ్లాలంటే దగ్గర దారి ఏర్పడుతుంది. వంతెన నిర్మిస్తారేమోనని ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్నాం.

- పెద్దమౌలాసాహెబ్, కాలువపల్లె

బదిలీల సందిగ్ధతను తొలగించండి

నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు



మంత్రి మండిపల్లితో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ నేతలు

రాయచోటిటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల్లో నెలకొన్న సందిగ్ధతను వెంటనే తొలగించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన ఎన్‌టీఏ నేతలతో కలిసి రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను సరైన గాడిలో పెట్టడానికి అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థ, ఇటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇబ్బంది కలగకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు, పదోన్నతులపై ప్రతిష్టంబన నెలకొన్న దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అవకాశం ఉన్నంత వరకు ఉపాధ్యాయ సంఘా లు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అందని ఆమోదయోగ్యంతోనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను త్వరలో ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోషియేషన్ నాయకులు బచ్చల శ్రీనివాసులు, కులశేఖర్‌రెడ్డి, గోవిందు నాగరాజు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినీ వ్యాను, ద్విచక్ర వాహనం ఢీ



ప్రమాదం జరిగిన స్థలంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు

ఓబులవారిపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి) : కడప-చెన్నై జాతీయ రహదారి మంగంపేట వద్ద శుక్రవారం రాత్రి మినీ ఐచర్ వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... నందలూరు మండలానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి రైల్వేకోడూరు నుంచి నందలూరుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రాజంపేట వైపు నుంచి వస్తున్న మినీలారీ ఢీకొంది. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని 108 వాహనం ద్వారా రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అక్కడి నుంచి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



వెంకటరెడ్డి మృతదేహం

ములకలచెరువు, మే 17 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...మండలంలోని చౌడసముద్రం పంచాయతీ చెట్లవారిపల్లెకు చెందిన వెంకటరెడ్డి (38) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య వెంకటరమణమ్మ, ఇద్దరు కుమార్తెలు సుస్మిత, అశ్విని, కుమారుడు చరణ్ ఉన్నారు. చాలా రోజులుగా వ్యవసాయం కోసం అప్పులు చేసి పంటలు చేతికిరాక మానసికంగా బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఈనెల 14వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన బంధువులు చికిత్సల నిమిత్తం 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా రైతు మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

మదనపల్లెలో భారీ వర్షం

- జలమయమైన రహదారులు
- ఆగిన విద్యుత్ సరఫరా
- ట్రాఫిక్‌కు అంతరాయం





బెంగళూరు బస్టాండులో నిలిచిన వర్షపునీరు - మార్వారివీధిలో వర్షపు జల్లుల దృశ్యం

మదనపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురసింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన వర్షం..అరగంటకుపైగా దంచికొట్టింది. దీంతో వాహనదారులు ఎక్కడిక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రహదారులు, కాలువలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ మండిపోయింది. ఎం వేడిమితో అల్లాడిపోయిన ప్రజలు..సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై..చివరకు 6 గంటలకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడక్కడా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ భారీ వర్షంతో పైప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీరు బెంగళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు ఏరియాలను ముంచెత్తింది. గాంధీ రోడ్డు, అంబేడ్కర్‌సర్కిల్‌లో వర్షపునీరు చేరి చెరువును తలపించాయి. అలాగే గాంధీరోడ్డు, ఇందిరానగర్, నీరుగట్టువారిపల్లె, తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డివిజన్‌లోని ములకలచెరువు, తంబళ్లపల్లె, కురబలకోట, మదనపల్లె మండలంలోని బొమ్మనచెరువు, చీకలబైలు, కొత్తపల్లె, సీటీఎం ఏరియాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ములకలచెరువు, తంబళ్లపల్లె ఏరియాలలో సాయంత్రం నుంచే ఈదురుగాలులతో కూడిన తుంపర్లు పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పాటు ఎండుతున్న పంటలకు ఉపశమనం కలిగినట్లయింది.



చిత్తూరు బస్టాండులో నిలిచిన వర్షపునీరు

పెన్నాలో ఇసుక అక్రమ తవ్వకాలు



పెన్నానదిలో ఇసుక రవాణాతో ఏర్పడ్డ గోతులు



ట్రాక్టర్లలోకడపకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న దృశ్యం

సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి) : అక్రమార్కులకు ఇసుక కాసులు కురిపిస్తోంది. పెన్నానది నుంచి కొందరు అక్రమంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకున్నా డేగనవారిపల్లె, సిద్దవటం హైలెవల్ వంతెన సమీపాన మూలపల్లె క్రాస్, లింగంపల్లి, టక్కోలి గ్రామాల వద్ద నుంచి ప్రతినిత్యం ఇసుక అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసి ఒక్కో ట్రిప్పు 4 వేల రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక తవ్వకాల వల్ల రైతులు పొలాల వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బోర్లు బయటపడ్డాయి. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ప్రస్తుతం వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు. కొంతమంది పొలాలకు మట్టి తరలింపు పేరుతో స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ వద్ద అనుమతి పొంది పెన్నా నది ఒడ్డున పెద్ద పెద్ద యంత్రాలతో ఇసుక తరలిస్తున్నారని స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాపై మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రమణ్యంను వివరణ కోరగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. పెన్నానది పరీవాహక ప్రాంతాల్లో జేసీబీ యంత్రంతో తవ్వకాలు చేపట్టకూడదని అక్రమ ఇసుక రవాణా అరికడతామని తెలిపారు.

21న డీఈవో కార్యాలయం ముట్టడి

యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి

పీలేరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు డీఈవో కార్యాలయ ముట్టడి ఈనెల 21వ తేదీ జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.సదాశివరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన పీలేరులో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లను పరిగణలోకి తీసుకోకుండా నియంత పోకడతో జీవో జారీ చేసిందని తెలిపారు. 21న బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి మండల శాఖ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ పోరాటం మన బడుల భవిష్యత్ కోసమేనన్న విషయం ఎవరూ మరువవద్దన్నారు. గత ప్రభుత్వం ఆరు విధానాల బడులను ప్రవేశపెడితే ఈ ప్రభుత్వం అవే విధానాలను అవలంభిస్తూ 9 రకాల బడులను ప్రవేశపెట్టిందని వాపోయారు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రపంచ బ్యాంక్ విధానాలను అమలు చేయడం శోచనీయం అన్నారు. సాకులు చెప్పి ఉద్యమానికి దూరంగా ఉంటే కొన్నాళ్లకు బడుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అందరు ఉపాధ్యాయులు పాల్గొని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.శివారెడ్డి పాల్గొన్నారు.

నిలువ ఉంచిన టపాసులు సీజ్

సుండుపల్లె, మే17 (ఆంధ్రజ్యోతి): అనధికారికంగా నిలువ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ దైవాదీనం తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలోని వెంగమరాజుగారిపల్లె సమీపంలో సోమలరాజు రాఘవేంద్రరాజు సుమారు రూ.1.50 లక్షల విలువ గల టపాసులను ఒక గదిలో నిలువ ఉంచినట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఈ టపాసులను నిలువ ఉంచడం చట్టరీత్యా నేరమని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్వో రమణ, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.


హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

నిమ్మనపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): దంపతులపై కోడి కత్తులతో దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి మండలం బోయకొండ పంచాయతీ యానాది కాలనీకి చెందిన దేవరకొండ యర్రప్ప (30), అక్కులప్ప, హనుమంతు అన్నదమ్ములు. తన భార్య శ్యామల (26)తో తమ్ముడు అక్కులప్ప వివాహేతర సంబంధం ఉందని అనుమానించిన యర్రప్ప తమ్ముడిని మందలించడంతో ఏడాది క్రితం అక్కులప్ప పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తన అన్న చావుకు యర్రప్ప, శ్యామల కారణమని భావించిన హనుమంతు పలుమార్లు వారితో గొడవ పడ్డాడు. శుక్రవారం బండ్లపై పంచాయతీ దుర్గవారిపల్లిలో తన మిత్రులు అశోక్ (21), శివానంద్ (29)తో కలసి కోడికత్తులతో అన్న వదినపై దాడి చేసి పరారయ్యారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

రామసముద్రం, మే 17 (ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు... మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఈనెల 14న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష రాయడానికి రామసముద్రంకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం బాలిక తల్లి స్వాతి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాజగోపురంపై పిడుగుపాటు



దెబ్బతిన్న విగ్రహాలు

పెద్దమండ్యం, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాపేపల్లి నరసింహస్వామి ఆలయ రాజగోపురంపై శుక్రవారం రాత్రి పిడుగు పడింది. దీంతో గోపురంపై ఉన్న ప్రతిమలు కొద్దిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే ఈ రాజగోపురానికి కుంభాభిషేకం చేశారు. పిడుగుపాటు నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు, వేద పండితులు వెల్లడించారు.

నేడు ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

రాయచోటి (కలెక్టరేట్), మే 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా ఆదివారం రాయచోటిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి డైట్ కళాశాల వరకు సాయంత్రం 6.30 గంటలకు సైలెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరం మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

హెచ్‌ఐవీ లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు, జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం, హెచ్‌ఐవీతో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసి వారి సేవలను గుర్తించడం కోసం, సమాజంలో హెచ్‌ఐవీ వల్ల కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాయచోటిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు మేము గుర్తించుకుంటాం, మేము మాట్లాడతాం, మేము నడిపిస్తాం అనే థీమ్‌తో ఈ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు.

నాటుసారా విక్రేతల అరెస్టు



పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

మదనపల్లె టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ భీమలింగ కథనం మేరకు..నిమ్మనపల్లె మండలం బురుజుమాదిగపల్లెకు చెందిన రెడ్డెప్ప కుమారుడు రవి (46)ను అదుపులోకి తీసుకుని ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. దివిటివారిపల్లె వద్ద సారా విక్రయిస్తున్న చిన్నరెడ్డెప్ప (54)ను అదుపులోకి తీసుకుని 7 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు జబీవుల్లా, జోర్కాస్, హెచ్‌సీలు మహమ్మద్ అలి, శ్రీనివాసులు, పీసీలు వెంకటేశ్, నాగరాజు, మధు, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కలసపాడు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐటీఐ కళాశాల సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవ్వ, మనువడు మృతి చెందారు. వివరాల్లోకెళితే... సింగరాయపల్లె గ్రామానికి చెందిన తలారి జస్వంత్ (14) అతని అవ్వ సారమ్మ (45) కలసపాడు నుంచి సింగరాయ పల్లెకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న అవ్వ, మనువడు అక్కడికక్కడే మృతిచెందారు. తమ గ్రామంలో జరిగే తిరుణాలకు సరుకులు తీసుకొని గ్రామానికి వస్తుండగా చెన్నుపల్లె నుంచి గొర్రెలు తీసుకొని వెళ్తున్న వాహనం ఢీకొంది. ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిమోతి తెలిపారు. ప్రమాద విషయం తెలిసి సంగరాయపల్లె గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

పిడుగు పడి ఒకరు...


మృతిచెందిన సుబ్బరామయ్య

చాపాడు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లవోలు గ్రామం వద్ద పొలాల్లో పిడుగుపడి బాలాయపల్లె సుబ్బరమణయ్య (35) మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో గాలివాన కురిసింది. ఆ సమయంలో అతనికి కొద్దిదూరంలో పిడుగుపడి మృతిచెందినట్లు తెలిపారు. మేకలు, గేదెలు మేపుకునేందుకు పొలాల్లోకి వెళ్లగా ఈ సంఘటన జరిగింది. పిడుగు పడి అతని శరీరం నల్లగా మారింది. పిడుగు పడే సమయంలో అతనికి కొద్ది దూరంలో మరో ఇద్దరు మహిళలు ఉన్నారు. కానీ వారికి, గేదెలు, మేకలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అతన్ని ప్రొద్దుటూరులోని జిల్లా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు ఆటోలో తీసుకుపోయారు. అతనికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బరమణయ్య మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గుర్తు తెలియని వృద్ధుడు...


మృతిచెందిన గుర్తుతెలియని వృద్ధుడు

పులివెందుల, మే 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఓ వైన్‌షాప్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. సీఐ చాంద్ బాష వివరాల మేరకు.. దాదాపు 68 ఏళ్లు కలిగిన వృద్ధుడు తీసేసిన బస్టాండ్ సమీపంలోని వైన్ షాపు వద్ద మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతిచెందాడు. ఇతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఈ వృద్ధుడు ఎవరన్నది గుర్తించలేకపోతున్నామన్నారు. ఇతని గుర్తింపు కోసం సోషల్ మీడియా ద్వారా మృతుడి ఫొటోలను పంపించామని తెలిపారు. ఎవరికైనా వృద్ధుడి సమాచారం తెలిస్తే అతని మృతదేహాన్ని తీసుకెళ్లవచ్చని ఆయన వివరించారు.

ట్రాక్టరు- ఆటో ఢీకొని మహిళ...

మైదుకూరురూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని లెక్కలవారిపల్లె సమీపంలో శనివారం తెల్లవారుజామున ట్రాక్టర్, ఆటో ఢీకొని నానుబాల పల్లెకు చెందిన పేర్నపాటి సుబ్బమ్మ (42) అనే మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి సమాచారం మేరకు.. నానుబాలపల్లె నుంచి నల్లపురెడ్డిపల్లెకు వ్యవసాయ కూలీలు ఆటోలో వెళుతుండగా లెక్కలవారిపల్లె సమీపంలో నల్లపురెడ్డిపల్లె నుంచి వనిపెంటకు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొనింది. ఈ ప్రమాదంలో మహిళ మృతి చెందగా, ఆరు మంది మహిళలకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

భర్త వేధింపులు తాళలేక..

ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యం

పులివెందుల, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రబల్లె గ్రామానికి చెందిన స్వాతి అనే మహిళ భర్త వేధింపులు తాళలేక తన ఇద్దరు కుమార్తెలతో శుక్రవారం రాత్రి అదృశ్యమైంది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చాంద్‌బాష తెలిపారు. స్వాతి భర్త దేవేంద్ర అనుక్షణం వేధిస్తుండేవాడని, ఈ వేధింపులు తాళలేక కుమార్తెలు శ్రావ్య, హరిణిలను తీసుకొని వెళ్లిపోయిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మహానాడు విజయవంతానికి సహకరించాలి


విలేకరులతో మాట్లాడుతున్న హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి): మహానాడు విజయవంతం చేసేందుకు జిల్లాలో ప్రతిఒక్కరూ సహకరించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం కడప నగరం హరిటవర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో మహానాడు జరగబోతోందన్నారు. టీడీపీ 43 ఏళ్ల చరిత్రలో మొదటిసారిగా కడపలో నిర్వహించడం జిల్లా వాసులకే కాక రాయలసీమ వాసులకు గర్వకారణంగా భావిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అందరం కలిసి మహానాడును విజయవంతం చేయాలని కోరారు.

మహానాడు విజయవంతమే అందరి లక్ష్యం

మహానాడు విజయవంతం చేయాలన్నదే ప్రతిఒక్కరి లక్ష్యమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ పిలుపునిచ్చారు. శనివారం కడప టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు, కమిటీలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్‌రెడ్డి, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్‌లతో పాటు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు

న్యాయం చేయాలి : ఎస్టీఎఫ్


మాట్లాడుతున్న ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు

కడప ఎడ్యుకేషన్, మే 17 (ఆంధ్రజ్యోతి): స్టడీ లీవ్‌లో వెళ్లిన ఉపాధ్యాయుల స్థానాన్ని 8 సంవత్సరాలు పూర్తి కాకుండానే బదిలీలలో చూపించరాదని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కడప నగరం ఎస్టీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఓ నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ వారికి ప్రభుత్వం కల్పించిన ఎడ్యుకేషన్ లీవ్ విత్ పే అలవెన్స్ కూడిన స్టడీ లీవ్‌కి వెళ్తే ఆ ఉపాధ్యాయుడు పనిచేసే స్థానాన్ని ఖాళీ చూపించడం సరికాదన్నారు. ఇటీవల విడుదలైన బదిలీలు డ్రాఫ్ట్ చట్టంలో స్టడీ లీవ్‌పైన ఉన్నత విద్యలు అభ్యసించే ఉపాధ్యాయులు పాఠశాలలో అతని పోస్ట్ ఖాళీగా చూపుతున్నారన్నారు. దీని వల్ల ఆయా ఉపాధ్యాయులు స్టడీ లీవ్ పూర్తి చేసిన తర్వాత అతను ఎక్కడ ఉద్యోగం చేయాలన్నది అయోమయం పరిస్థితి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు నాగరాజు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు శ్రీరాములు, రవిశంకర్, సలాం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ భవనం... అధ్వానం

- బాత్రూంల నీటితో లీకేజీలు
- తడిసిపోతున్న మందులు
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది


ఫార్మసీ విభాగం భవనం కప్పు లీకేజీ అవుతున్న దృశ్యం, తడిచిన మందులు

కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): రోగులకు జబ్బులను నయం చేయడానికి మందులు అందించే గది జబ్బున పడింది. ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారా..! కడప సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసీ విభాగం భవనం చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే...

నగర శివార్లలోని రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందిస్తూ జబ్బులను నయం చేస్తుంటారు. కానీ అదే ఆసుపత్రికి జబ్బు చేస్తే పట్టించుకునే నాథుడే లేరు. దాదాపు 20 ఏళ్ల నుంచి సేవలు అందిస్తున్న ఆసుపత్రిలో సరైన నిర్వహణ లేక భవనాలు శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఫార్మసీ విభాగం భవనం అనేక చోట్ల లీకేజీలతో దర్శనమిస్తోంది. దీంతో రోగులకు జబ్బులను నయం చేయడానికి అందించే మందులు పనికిరాకుండా పోతున్నాయి. ఇక అత్యవసర సమయంలో రోగులకు వినియోగించే పరికరాలు సైతం పాడయ్యే పరిస్థితి ఉంది. దీంతో ఫార్మసి సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఫార్మసీ అధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నా పట్టించుకునే వారే లేరు. ఇక కడప సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు మందు లిచ్చే ఫార్మసీ విభాగానికి ప్రత్యేక భవనం కూడా లేదు. పైపెచ్చు ఉన్న కాస్తోకూస్తో గదులను సైతం కాన్పులకు, గర్భిణీల ఓపీకి వినియోగించుకుంటున్నారు. దీంతో ఫార్మసీకి వచ్చే మందులు, ప్రతి రోజు వార్డుల నుంచి ఇండెంట్ తీసుకెళ్లే వారు, ఫార్మసీ సిబ్బందితో గందరగోళంగా ఉంటుంది. ఆసుపత్రులకు అన్ని విభాగాల వార్డులకు, సర్జరీలకు మందులిచ్చే ఫార్మసీ విభాగం ప్రత్యేక భవనం లేక, ఇరుకిరుకుగా, బాత్రూంల నుంచి వచ్చే నీటీ లీకేజీలతో నిత్యం ఇబ్బందుల నడుమ రోగులకు సేవలందిస్తున్నారు. ఫార్మసీ విభాగానికి ప్రత్యేక భవనం కేటాయించే వరకు, ప్రస్తుతం ఉన్న గదికి మరమ్మతులకు చేపట్టాలని ఫార్మసీ సిబ్బంది కోరుకుంటున్నారు.

అధికారులకు తెలియజేశాం..

ఫార్మసీ భవనం ఇరుకిరుకుగా ఉంది. మందులను నిల్వ చేయడానికి స్థలం సరిపోవడం లేదు. పైగా భవనం పైకప్పునకు లీకేజీలు ఉండడంతో బాత్రూంల నుంచి వచ్చే నీళ్లతో మందులు తడుస్తున్నాయి. అధికారులకు పలుమార్లు తెలియజేశాం.

-గీతా, ఫార్మసిస్టు, సర్వజన ఆసుపత్రి, కడప

ముంబై రోబోటిక్ కీళ్ల మార్పిడి సదస్సుకు జహంగీర్ బాషా



ముంబై కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డాక్టర్ జహంగీర్‌బాషా

కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్ బాషా ముంబైలో వెలిస్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ లేటెస్ట్ టెక్నాలజీ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకొని విజయవంతంగా ఆదివారం కడప నగరానికి తిరిగి రానున్నారు. ఈ సందర్భంగా శనివారం ముంబై నుంచి ఫోన్‌లో ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ముంబైలో జరిగిన కాన్ఫరెన్స్‌లో తాను కీళ్ల మార్పిడి టెక్నిక్‌ను ప్రదర్శించడం సంతోషంగా ఉందని, పలువురు సీనియర్ సర్జన్లు ప్రశంసించడం మరచిపోలేని అనుభూతినిచ్చిందన్నారు. ఇదే సదస్సులో కాలానుగుణంగా కొత్త సాంకేతికను అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. రోబో ద్వారా మోకాళ్ల కీళ్ల మార్పిడి రాయలసీమ ప్రాంత ప్రజానీకానికి అతి తక్కువ ధరకే చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ విధానం ద్వారా వందశాతం ఖచ్చితత్వంతో కూడిన మోకాళ్ల మార్పిడి సర్జరీలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా అతి తక్కువ కోత, వేగవంతమైన రికవరీ సమయం, చీము పట్టకుండా యాంటీబయాటిక్ కుట్లు వాడుతున్నామని తెలిపారు. స్టెయిన్ లెస్ స్టీల్ కోటెడ్, ల్యామినార్ ఎయిర్‌ఫ్లో ఆపరేషన్ థియేటర్లలో కేవలం అర గంటలోనే ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు ఆర్థోపెడిక్ విభాగంలోనూ, అలాగే కీళ్ల మార్పిడిలో లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా సీమ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా ప్రపంచ మార్కెట్‌లోకి వస్తున్న అత్యాధునిక వైద్య పరికరాలను కూడా జేబీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా, రాయలసీమలోనే మొట్టమొదటి అడ్వాన్స్‌డ్ లేటెస్ట్ రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జన్‌గా ఈయన ప్రసిద్ధిగాంచారు. రోబొటిక్ కీళ్ల మార్పిడి సర్జరీలను కడప నగరంలోని జేబీ హాస్పిటల్‌లో ఆయన విజయవంతంగా నిర్వహించారు. భారతదేశంలోని అతి కొద్దిమంది ప్రముఖ రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జన్లకు ముంబైలో నిర్వహించిన ఈ సదస్సుకు కడప నగరం నుంచి జహంగీర్ బాషా హాజరుకావడం పట్ల జేబీ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ అన్నారెడ్డి జయభారతి, జేబీ హాస్పిటల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోనే ప్రప్రథమంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబో అసిస్టెడ్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ప్రపంచంలోనే కీళ్లమార్పిడలో 40 ఏళ్ల అనుభవం కలిగిన జాన్సన్ అడ్ జాన్సన్ కంపెనీ చేత చేయబడిన అత్యాధునిక లేటెస్ట్ టెక్నాలజీ కలిగిన రోబో వెలిస్ రోబో అన్నారు. అంతేకాకుండా స్టేట్ ఆఫ్ ఆర్ట్, ఫాస్ట్‌ట్రాక్ కీళ్లమార్పిడి కలిగిన ఏకైక హాస్పిటల్‌గా పేరుగాంచింది.

వైభవంగా వీరాంజనేయస్వామి తిరునాళ్లు



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్

ఖాజీపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ముత్తులూరుపాడు వీరాంజనేయస్వామి తిరుణాల శనివారం వైభవంగా నిర్వహించారు. తిరుణాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టాసుధాకర్‌యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్‌లు బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి పొట్టిపాడు లక్ష్మయ్య వృషభాలకు రూ.80 వేలు, రెండో బహుమతి చెన్నకేశవులు రూ.60 వేలు, మూడో బహుమతి విజయ ఓబుల్‌రెడ్డి రూ.40 వేలు, నాలుగో బహుమతి విశ్వనాధరెడ్డి వృషభాలకు రూ.30వేలు నగదు బహుమతిని ఆలయ కమిటీ సభ్యులు అందించారు. అలాగే స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి

కమలాపురంరూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అబ్జర్వర్ మనోహర్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని మన నియోజకవర్గంలో నిర్వహించడం వల్ల మనందరిపై పెద్ద బాధ్యత ఉందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ముందుగా స్థానిక మూడు రోడ్ల కూడలి నందు టీడీపీ కార్యాలయం వరకు జాతీయ జెండాలు చేత బట్టుకుని ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు జవాన్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, లోకేశ్ మనపై నమ్మకంతో పెద్దభారం పెట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, పాలకపక్షంలో ఉన్నా రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం మొదలుపెట్టినా కమలాపురంలో నిర్వహించి విజయవంతం చేశామని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలపై మహానాడులో సీఎం వివరిస్తారని తెలిపారు. ఇప్పటికే కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని.. అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఒకరి చూపు.. మరొకరికి వెలుగు


పార్థివదేవం నుంచి కార్నియాలను సేకరిస్తున్న టెక్నీషియన్లతో స్నేహిత అమృత హస్తం సేవా సమితి సభ్యులు

పులివెందులటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ వ్యక్తి నేత్రాలు దానం చేయడంతో మరొకరి జీవితంలో వెలుగులు నింపాయి. నగిలి బసిరెడ్డి (79) శనివారం మరణించడంతో ఆయన నేత్రాలను దానం చేసేందుకు వారి కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఈ క్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి వారికి సమాచారం అందించారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివదేహం నుంచి సేకరించిన కార్నియాలను మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో సేకరించి వాటిని హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీ కరించిన కుటుంబ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, శశిధరరెడ్డిలకు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ, పురప్రముఖులు, వైఎస్ మదన్‌మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, బంధువులు, సన్నిహితులు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ నిర్మాణ పనులు కూల్చివేత



తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న తహసీల్దారు, పోలీసులు

వల్లూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తోళ్లగంగనపల్లె సమీపంలో సర్వే నెం.87 వాగు పొరంబోకులో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణ పనులు చేశారని, వాటిని శనివారం తొలగించామని తహసీల్దారు శ్రీవాణి తెలిపారు. ఆమె వివరాల మేరకు.. పై సర్వే నెంబరులో వాగు పొరంబోకు, హైవే రోడ్డుకు దాదాపు పది సెంట్ల వరకు అక్రమంగా నిర్మాణ పనులను చేశారని, సదరు వ్యక్తికి రెవెన్యూ ద్వారా నోటీసులు కూడా అందించామన్నారు. అయితే ఎంతటికీ సమాధానం రాకపోవడంతో శనివారం ఈ అక్రమ కట్టడాన్ని తొలగించామని తహసీల్దారు తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ స్థలంలో కానీ వాగు పొరంబోకులో కానీ హైవే నిర్మాణం వద్ద పనులు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు హరి, స్థానిక వీఆర్వో అనంతరాజు, పంచాయతీ సర్వేయరు హైదర్‌అలీ పోలీసుల సమక్షంలో అక్రమ నిర్మాణాలు తొలగించారు.

తహసీల్దార్లపై కేసులు నమోదు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల నుంచి భూమిని కాజేసేందుకు వైసీపీ పక్కా ప్రణాళికతో ఫ్రీహోల్డ్ చట్టాన్ని తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో ఉన్న భూముల ఫ్రీహోల్డ్‌లో అక్రమాలకు పాల్పడిన జిల్లాకు చెందిన తహసీల్దార్లను ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.



WANTED

కడపలో ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు Field Sales Executive / Distributer కావలెను. Location: కడప/రాయచోటి/ప్రొద్దుటూరు. Salary:28,000/-+Allowance కలవు. (T&C) Cont : 80195 44311

Ajc-000

పాసుపోర్టు పోయినది

కొప్పోలు అనిల్ కుమార్ రెడ్డి తండ్రి కొప్పోలు చలపతి రెడ్డి, D.No.1/39, నల్లపురెడ్డిపల్లి విలేజ్, బెస్తపల్లి పోస్ట్, పెనగలూరు మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పాసుపోర్టు నెం. M7922062, జిరాక్స్ నిమిత్తం ఇంటినుండి పెనగలూరుకు ఆటోలో వెలుతుండగా పోయినది. దొరికినవారు అందజేయగలరు.

Ajc-000

WANTED

Required teachers for maths, bio, and physics for higher classes. better salaries, free bording and lodging call: 9110557746.

AJA-3983

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

UTI MUTUAL FUND

ప్రతినెల రూ.18,000 6 అద్భుత పథకాలు 60నెలలు @ Nearly రూ. 16,70,000 To రూ.17,80,000! పథకాల ROM OD కొరకు 98660 99827, 95152 88917

Ajc-233991

బోర్ పాయింట్ చూడబడును

జై గురుదత్త, కె.వి.రమణ, M.Sc., (Geologist) భూగర్భజల పరిశోధన, బోర్ పాయింట్ చూడబడును. సెల్ నెంబర్ : 63023 28007

Ajc-233881

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిప్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA-237552

CHANGE OF NAME

★ I, NAMA PRASAD (OLD NAME) S/O NAMA SATHYA NARAYANA, R/o 11/84, Lakshmi Nagar, Proddatur-516360. YSR Dist. A.P. Now I am Changed my Name to NAMA VENKATESWARA PRASAD (NEW NAME). Hence forth,I will be known as NAMA VENKATESWARA PRASAD. AJH-003184

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషిని కలిసిన ఎమ్మెల్యే



రైల్వేకోడూరు, మే 17(ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వేస్టేషన్‌లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషికి రైల్వేకోడూరు జనసేన ఎమ్మెల్యే, విప్ అరవ శ్రీధర్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పౌరసరఫరాల సేవల బలోపేతానికి సంబంధించి కీలకమైన చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేత తాతంశెట్టి నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి మంత్రిని కలిసిన టీడీపీ నాయకులు



ఒంటిమిట్ట, మే 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితను శనివారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో పెనుగొండలోని మంత్రి స్వగృహంలో కలిసి మండలంలోని సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి తెలిపినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు ఎస్వీ రమణ, ఎంవీ రమణ, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన పూజలు

రైల్వేకోడూరు, మే 17(ఆంధ్రజ్యోతి): గుంజననది నడిబొడ్డున వెలసిన వెంకయ్యస్వామి ఆలయంలో శనివారం ఆరాధన పూజలు, భజనలు చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యస్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మట్లంపల్లి గ్రామం, కంభంవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లాలోని సర్వే నం.లు 3/1, 3/2, ఎ.15.30 సెంట్లు, 5/1, 5/2- ఎ.9.14 మరియు 6- ఎ.8.20 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ.32.64 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తుకు దిగువ యజమానుల నుండి నా క్లయింట్ కొనుగోలు చేయడానికి ఉద్దేశిస్తున్నారు. **1. సర్వే నం.6- ఎ.8.20 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తు:-** ఎ. శ్రీ వి. అరవింద బాబు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ వై. నాగేంద్ర యొక్క ఎ.1.90 సెంట్ల విస్తీర్ణం. సి. శ్రీ గుల్షన్ కుమార్ చావ్ల యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ పి. వీరస్వామి యొక్క ఎ.2.30 సెంట్ల విస్తీర్ణం. ఇ. శ్రీ ఎం. ఆదిత్య యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. **2. సర్వే నం. 5/1, 5/2, ఎ.9.14 సెంట్ల వ్యవసాయభూమి యావత్తు :-** ఎ. శ్రీ పి.వీరస్వామి యొక్క ఎ.0.15 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ బి.నాగరమేష్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. సి. శ్రీ చక్రవర్తి వి.పి.ఎస్. యొక్క ఎ.2.99 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ ఎం.వెంకట్ సుందర్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. ఇ.శ్రీ ఎం. ధర్మేంద్ర యొక్క ఎ. 2.00 సెంట్ల విస్తీర్ణం. **3. సర్వే నెం. 3/1, 3/2, ఎ.15.30 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తు :-** ఎ.శ్రీ రాంబాబు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ బి.అరవింద్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. సి.శ్రీ పిఎస్‌ఎస్ సందీప్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ బి.సూర్యప్రకాష్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఇ. శ్రీ కె.వెంకటేశ్వర్లు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఎఫ్. శ్రీ కె.శివ కుమార్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. జి. శ్రీ ఎం.వి.శ్రీనివాస ప్రసాద్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. హెచ్. శ్రీ బి. నాగ రమేష్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఐ.శ్రీ టి.అనంతరావు యొక్క ఎ.4.00 సెంట్ల విస్తీర్ణం. జె. శ్రీ కె. సత్యకృష్ణ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. కె. శ్రీ ఎం. ఉషశ్రీ యొక్క ఎ.0.30 సెంట్ల విస్తీర్ణం.

పై విషయానికి సంబంధించి ఎవరికైనా ఏదైనా అభ్యంతరం లేదా క్లెయిమ్‌లు ఉన్నట్ల యితే ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలో రాతపూర్వకంగా అక్షేపణలు మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్రదించ గలరు. ఒకవేళ ఎటువంటి ఆక్షేపణ స్వీకరించబడని ఎడల ఎటువంటి క్లెయిమ్ లేదని భావించ బడుతుంది మరియు ఆ తరువాత చేసిన ఏదైనా క్లెయిమ్ పరిగణించబడదు. తదుపు గుణంగా నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ కొరకు కొనసాగుతారు.

సం/- వై. స్పందన్ రెడ్డి, అడ్వకేట్

ఫ్లాట్ నం.202, మోడేపల్లి రెసిడెన్సీ, సాయినాథ్ కాలనీ, ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు,

మొబైల్: 9885645393, ఇ మెయిల్ ఐడీ : yslegalauditor@gmail.com

పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలి

- ప్రజలకు అవగాహన కల్పించాలి
- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో పాల్గొన్న అధికారులు

రైల్వేకోడూరు, మే 17(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రమైన వాతావరణంలో ప్రజలు ఆరోగ్యంగా జీవించాలని డివిజనల్ పంచాయతీ అధికారి నరసింహమూర్తి తెలిపారు. శనివారం రైల్వేకోడూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వీధుల్లో చెత్తను పడవేయరాదన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. బీట్ ది హీట్ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి దండే వెంకటవరప్రసాద్‌రావు, ఉపాధిహామీ ఏపీవో మృత్యుంజేయరావు, కూటమి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, ఎంపీడీవో సూపరెండెంట్ చంద్రబాబురాజు, ఉపాధి, వెలుగు, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

ఒంటిమిట్ట, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎంపీడీవో గౌస్‌బాషా తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతిల్లో దాతల ద్వారా మజ్జిగ పంపణీ, గ్రామసభలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర

నందలూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్రను సాధించవచ్చునని మండల ప్రత్యేక అధికారి రామచంద్రనాయక్ పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపల్లె గ్రామ సచివాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు బీట్ ద హీట్ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని సచివాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటి, పశువులకు నీటి తొట్లను ప్రారంభిమచామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఎంపీడీవో ఆర్.రాధాకృష్ణంరాజు, డిప్యూటీ ఎంపీడీవో సునీల్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

పెనగలూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనే ఐసీడీఎస్ లక్ష్యమని గ్రేడ్-1 సీనియర్ సూపర్‌వైజర్ రాజేశ్వరి అన్నారు. శనివారం నెల్లూరు అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త పి.రాజమ్మ అధ్యక్షతన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం పైకప్పుకు చల్లదనం ఇచ్చే తెల్లరంగును వేయించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం ఆవరణలో మొక్కల పెంపకం చేపట్టారు. ఈటమాపురం, నాయుడువారిపల్లె అంగన్వాడీ కేంద్రాల్లో జరిగిన స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి పుచ్చకాయల రవికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను ఎంపీడీవో విజయరావు పర్యవేక్షించారు.

పుల్లంపేటలో ర్యాలీ

పుల్లంపేట, మే 17 (ఆంధ్రజ్యోతి): పుల్లంపేటలో శనివారం స్పెషల్ ఆఫీసర్ ఎం.మహేష్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో బీట్ ద హీట్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, ఏవో శ్రీధర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

గాలివీడు, మే 17(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛందంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మూడవ శనివారం సందర్భంగా ఎంపీడీవో జవహర్ బాబుతో కలిసి అన్ని గ్రామ పంచాయతీల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా గాలివీడు-2 గ్రామ సచివాలయం నుండి బస్టాండు వరకు బీట్ ద హీట్ ర్యాలీ నిర్వహించారు. అంతేగాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు, గోరాన్‌చెరువు, అరవీడు, గాలివీడు గ్రామాల్లో వైద్య శిబిరాలు, పశువులకు, పక్షులకు నీటి సౌకర్యం కల్పించడం, అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త దిబ్బలను తొలగించారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

లక్కిరెడ్డిపల్లె, మే17(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఇన్‌చార్జి ఎంపీడీవో ఉషారాణి, డీటీ రెడ్డెన్న, ఎంఈవో చక్రేనాయక్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం లక్కిరెడ్డిపల్లె, అనంతపురం ఈడిగపల్లె, మద్దిరేవుల ఈడిగపల్లె, నెహ్రూ నగర్, సోమలవాండ్లపల్లెలో వైద్య సిబ్బంది ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. స్వచ్ఛతపై ర్యాలీ చేసి గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజనీశ్‌రెడ్డి, సర్పంచ్ చంద్రమ్మ, సచివాలయం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వేకోడూరులో మానవహారం



నందలూరు ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటుతున్న దృశ్యం



పుల్లంపేటలో అధికారుల ర్యాలీ

స్వచ్ఛత కోసం చెయ్యి కలపాలి

సుండుపల్లె, మే 17(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ చెయ్యి చెయ్యి కలపాలని ఈవోపీఆర్డీ సురేశ్ బాబు అన్నారు. శనివారం శనివారం మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో మాలిక్‌ఆషా, టీడీపీ సీనియర్ నాయకుడు చెన్నంశెట్టి వెంకట్రమణ, తదితరులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన సిద్దవటం బస్టాండు కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాకరాపేట గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ తుర్రా చిన్నక్క మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాజ్‌యాస్మిన్, పంచాయతీ సెక్రటరీ రాజేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.



మద్దిరేవుల ఈడిగపల్లిలో మెడికల్ క్యాంపు



ఒంటిమిట్టలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

పెనుగాలులకు నేలకొరిగిన చెట్లు

- విద్యుత్ సరఫరాకు అంతరాయం

సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సిద్దవటంలో శనివారం పెనుగాలులకు, వర్షాలకు చెట్లు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రంలోని ఆకులవీధి, జ్యోతి, వంతాటిపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిశాయి. పెనుగాలులకు వృక్షాలు నేలకొరగడంతో విద్యుత్‌కు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. విరిగి పడిన చెట్లను పూర్తిగా తొలగించి విద్యుత్‌ను సరఫరా చేస్తామని ఏఈ జయచంద్ర తెలిపారు.



మహానాడును విజయవంతం చేయాలి

సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి): ఈనెల 27, 28, 28వ తేదీల్లో కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు కాడె చెంచయ్యనాయుడు అన్నారు. మండలంలోని బాకరాపేట గ్రామంలో తన నివాసంలో శనివారం ఆయన మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని వైభవంగా, ఆహ్లాదకరంగా నిర్వహించేందుకు రాష్ట్ర నాయకులు కృషి చేస్తున్నారని, ఈ వేదిక ద్వారా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజాన్ని అందించే సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు చంద్రబాబు నాయకత్వంలో న్యాయం జరుగుతుందన్నారు.

మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యం

వీరబల్లి, మే 17(ఆంధ్రజ్యోతి): మెరుగైన జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా పని చేయాలని డీఆర్‌డీఏ పీడీ బండి సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యులకు మెరుగైన జీవనోపాధుల ఆలోచన కల్పించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. సమీకృత వ్యవసాయంలో మంచి జీవనోపాధులు, ప్రకృతి సమతుల్యత, ఆరోగ్యంపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. జీవనోపాధుల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ గంగార్జున మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మునగ సాగుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందన్నారు. మండలంలో 100 ఎకరాల్లో మునగ వ్యవసాయం ద్వారా ప్రాసెసింగ్ యూనిట్‌కు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీయం ఖాదర్‌వలి, వెలుగు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

స్వచ్ఛాంధ్రపై అవగాహన కలిగి ఉండాలి

రాజంపేట టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పురపాలక ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై శనివారం అవగాహన ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని సంతోషంగా జీవించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని, పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి, పోలీసుస్టేషన్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

వైభవంగా వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

లక్కిరెడ్డిపల్లె, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని పందిళ్లపల్లి పంచాయతీ జే.వడ్డెపల్లిలో వెలసిన దేవరెద్దు ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సేమత వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరై స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జే.వడ్డెపల్లిలో ఐదు సంవత్సరాలుగా తాగునీటితో ఇబ్బందులు పడుతున్నామని, సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరారు.

ఆలయంలో క్లీన్‌అండ్‌గ్రీన్

రైల్వేకోడూరు, మే 17(ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డున వెలసిన భుజంగేశ్వరస్వామి ఆలయంలో శనివారం క్లీన్‌అండ్‌గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఆలయాన్ని శుభ్రం చేసి చెత్తచెదారాలను ఎత్తివేశారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు శివ భక్తులు తోట శ్రీనివాసులు, హరి తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథస్వామి అన్నదాన ట్రస్టుకు రూ.40116



విరాళం అందిస్తున్న నిట్టూరు బాబు దంపతులు

నందలూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సౌమ్యనాథస్వామి ఆలయ శాశ్వత అన్నదాన ట్రస్టుకు రాజంపేటకు చెందిన నిట్టూరు బాబు, మున్ని దంపతులు రూ.40,116 కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, సభ్యుడు లంకయ్యగారి సుబ్బరామయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం భక్తుల కోసం శుక్రవారం, శనివారాల్లో అన్నదానం నిర్వహిస్తున్నామని, నిత్యాన్నదానం కోసం కార్యాచరణ రూపొందుతోందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సాయి పెంచలయ్య, వరదయ్య, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పశువుల నీటి తొట్లు ప్రారంభం



పశువుల నీటి తొట్టిని ప్రారంభించిన అధికారులు

రైల్వేకోడూరు రూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలో రూ.33.12 లక్షలతో మొత్తం 94 పశువుల నీటి తొట్లను శనివారం డివిజనల్ పంచాయతీ అధికారి నరసింహమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి తొట్ల ఏర్పాటుతో ఏ కాలమైనా పశువులకు నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. పాడి రైతులు తమ పశువులను మేపుకుని వచ్చే సమయంలో నీటి తొట్టి దగ్గర నీటిని తాపించుకుని ఇంటి తీసుకుని వెళ్లేందుకు ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వం నిధులు కేటాయించి ఏర్పాటు చేయించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో మృత్యుంజేయనాయుడు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి దండే వెంకటవరప్రసాద్‌రావు, మండల పరిషత్ సూపరిండెంట్ చంద్రబాబురాజు, కూటమి నాయకులు పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి వీరాంజనేయస్వామి తిరునాళ్లు



సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగంపల్లె శివారులో వెలసిన వీరాంజనేయ స్వామి తిరునాళ్లు ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. 20న గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, నవ కలశ స్థాపన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, తీర్థ ప్రసాదాలు, సాయంత్రం అష్టోత్తర నామార్చన, మంగళహారతి, రాత్రి భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. 21న పంచామృతాభిషేకం, ఆకుపూజ, అర్చన, మంగళహారతి, మధ్యాహ్నం అన్నదాన వితరణ, సాయంత్రం సహస్ర నామార్చన, తీర్థ ప్రసాదాలు ఉంటాయన్నారు. 22న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, పంచ కలశాలతో పంచ సింధూర అభిషేకం, నవగ్రహ హోమం, తీర్థ ప్రసాదాలు వినియోగం జరుగుతాయన్నారు. అనంతరం వృషభరాజముల బండలాగుడు పోటీలు, సాయంత్రం కోలాటం, వడమాల పూజ, రాత్రి స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు.

ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను యథావిధిగా కొనసాగించాలి

రాయచోటిటౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉర్దూ, ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను యథావిధిగా కొనసాగించాలని ఉర్దూ టీచర్స్ అసోషియేషన్ (రూటా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ ముస్తాఖ్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తితో సంబంధం లేకుండా వస్తున్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టులను రాత్రికి రాత్రి ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదని, వాటిని అలాగే కొనసాగించాలని కోరారు.

ముగిసిన భువనగిరి నరసింహుడి బ్రహ్మోత్సవాలు

రాజంపేటటౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలం పవిత్ర పుణ్యక్షేత్రమైన భువనగిరిపల్లె లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజావరోహణం, మారుపల్లెం కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి. చివరి రోజు ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ఆలయ అభివృద్ధి దాత, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్‌కుమార్ స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు స్వామివారిని పుష్పాలంకరణ చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు, శివరామరాజు, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాధ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకుడు యోగీశ్వర్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి మారుపల్లెం వేసి ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భువనగిరిపల్లె గ్రామ ప్రజలు, ఆలయ అభివృద్ధి దాతలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి తోమాల పూజ

రైల్వేకోడూరు, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ త్రిమూర్తినగర్‌లో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం తోమాల సేవ, పూజలు నిర్వహించారు. అలాగే ఏర్పేడుకు చెందిన గిరిజనులు చెంచులక్ష్మీ అమ్మవారి పొందు సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, మే17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో ఉన్న మంత్రి నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందని మంత్రి అధికారులకు సూచించారు.

వింటే భారతం వినాలి.. తింటే గారెలు తినాలి

రామాపురం, మే17(ఆంధ్రజ్యోతి): వింటే భారతం వినాలి.. తింటే గారెలు తినాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాభారతం ఎంత విన్నా ఇంకా వినాలనిపిస్తుందన్నారు. అనంతరం మహాభారతానికి లక్ష రూపాయలు, కళాకారులకు రూ.10 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌రెడ్డి, భవనం వెంకట్రామిరెడ్డి, చెన్నక్రిష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, రెడ్డికుమార్, తదితరులు పాల్గొన్నారు.



మహాభారతం కళాకారులతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం | జన్మదిన శుభాకాంక్షలు | ప్రమాణస్వీకారం | వివాహ మహోత్సవం | ఉద్యోగ విరమణ | విదేశీయానం | స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి. అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్ | షష్టిపూర్తి మహోత్సవం | సినిమా యాడ్స్ | శ్రద్ధాంజలి | లీగల్ యాడ్స్ | ప్రభుత్వ ప్రకటనలు | క్లాసిఫైడ్స్

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం: సర్వే నెం. 137 & 138/3, ఊట్లపల్లి, చెన్నూరు మండలం, కడప. Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు: కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134

కమలాపురం : 9985411183 | ప్రొద్దుటూరు : 9985921354 | పులివెందుల : 9985411183

జమ్మలమడుగు : 9985401296 | మైదుకూరు : 7989603861 | రాజంపేట : 9985411193

రాయచోటి : 9985411193 | బద్వేలు : 9985921375 | కోడూరు : 9985411193

రెండు రాష్ట్రాలను కలిపే రహదారిపై నీలినీడలు

- దశాబ్దాలుగా పాపాఘ్నిపై వంతెన నిర్మాణానికి గ్రహణం
- వంతెన నిర్మిస్తే ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు కొత్త మార్గం
- కడప-బెంగళూరుకు తగ్గనున్న 60 కిలోమీటర్ల దూరం

ములకలచెరువు, మే 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలతో పాటు రాయలసీమ పరిధిలోని మూడు జిల్లాలను దగ్గర చేసే రహదారిపై నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయి. పాపాఘ్ని నదిపై వంతెన నిర్మాణం చేపడితే కడప-బెంగళూరుకు కొత్తమార్గం ఏర్పడుతుంది. అయితే వంతెన నిర్మాణానికి దశాబ్దాలుగా గ్రహణం పట్టుకుంది. రాయలసీమలోని అన్నమయ్య, కడప, శ్రీసత్యసాయి జిల్లాల సరిహద్దు గ్రామాల ప్రజల స్వప్నం కలగా మిగిలిపోయింది. వంతెన నిర్మాణం దశాబ్దాల నుంచి ప్రతిపాదనల దశలోనే ఉండిపోయింది. వంతెన నిర్మాణం పూర్తి చేసి ఇరువైపులా కిలోమీటరు రోడ్డు వేస్తే కొత్త మార్గం ఏర్పడి కడప-బెంగళూరుకు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ములకలచెరువు మండలం కాలవపల్లె సమీపంలో పాపాఘ్ని నది కాలువ ప్రవహిస్తోంది. కాలువకు ఇరువైపులా అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల సరిహద్దులు ఉన్నాయి. అలాగే ఇరువైపులా తారు రోడ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ మార్గంలో ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వర్షాకాలంలో కాలువ అధికంగా ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. ఈ నదిపై వంతెన నిర్మాణం చేపట్టి ఇరువైపులా కిలోమీటరు మేర తారు రోడ్డు వేస్తే కొత్త మార్గం ఏర్పడుతుంది. ప్రస్తుతం బెంగళూరు నుంచి కడపకు వెళ్లేందుకు మదనపల్లె, రాయచోటి మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పాపాఘ్నిపై వంతెన నిర్మిస్తే బెంగళూరు నుంచి చింతామణి, బి.కొత్తకోట, ములకలచెరువు, కాలువపల్లె, సత్యసాయి జిల్లా పెడబల్లి, గాలివీడు, రాయచోటి మీదుగా కడపకు కొత్త మార్గం ఏర్పడుతుంది. ఈ మార్గం వల్ల బెంగళూరు-కడపకు 60 కిలోమీటర్ల దూరం తగ్గి విలువైన ఇంధనం, సమయం ఆదా అవుతుంది. ములకలచెరువు, బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం మండలాల ప్రజలు శ్రీసత్యసాయి జిల్లాలోని ఎన్‌పీ కుంట, గాండ్లపెంట, అన్నమయ్య జిల్లాలోని పెడబల్లి, గాలివీడు, రాయచోటి, కడప ప్రాంతాలకు వెళ్లేందుకు అతి దగ్గర మార్గం ఏర్పడుతుంది. కాలువపల్లె నుంచి నది దాటితే అర కిలోమీటరు దూరంలోనే పెడబల్లి రోడ్డుకు చేరుకోవచ్చు. శ్రీసత్యసాయి జిల్లాలోని తిమ్మమ్మమర్రిమాను వెళ్లేందుకు కాలువపల్లె పంచాయతీలోని గ్రామాల ప్రజలు నది దాటి వెళితే ఎనిమిది కిలోమీటర్లు దూరం మాత్రమే ఉంది. ఇక్కడి నుంచి తిమ్మమ్మమర్రిమానుకు బస్సులో వెళ్లాలంటే ములకలచెరువు మీదుగా మూడు బస్సులు మారి 50 కిలోమీటర్ల వెళ్లాల్సి వస్తోంది. 1996లో రూ.5 లక్షలతో పాపాఘ్నిపై నిర్మించిన కాజ్‌వే నెల రోజుల వ్యవధిలోనే వరదలకు కొట్టుకుపోయింది. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న వంతెనను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు మాట ఇచ్చి అమలు చేయడం మరిచారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి దశాబ్దాలుగా కాగితాలకే పరిమితమైన పాపాఘ్ని వంతెన నిర్మాణానికి చొరవ తీసుకోవాలని మూడు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.



కాలువపల్లె సమీపంలోని పాపాఘ్ని నదిపై వంతెన నిర్మించాల్సిన ప్రదేశం

కూటమి ప్రభుత్వంపై ఆశలు

ములకలచెరువు మండలం కాలువపల్లె సమీపంలోని పాపాఘ్నిపై వంతెన నిర్మాణానికి ఇక్కడి ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. ఎన్నోమార్లు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోయింది.

వైసీపీ ప్రభుత్వం వంతెన నిర్మాణం గురించి పట్టించుకున్న పాపానపోలేదని పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వమైనా చొరవ తీసుకుని వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వంతెన నిర్మాణం చేపడితే అత్యంత మారుమూల ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.



పాపాఘ్ని కాలువకు అర కిలోమీటరు దూరంలో ఉన్న పెడబల్లి రోడ్డు

రెండు రాష్ట్రాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది



పాపాఘ్నిపై వంతెన నిర్మిస్తే ఆంధ్ర-కర్ణాటక రాష్ట్రాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది. మూడు జిల్లాల సరిహద్దు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కర్ణాటక రాష్ట్రం నుంచి అన్నమయ్య, శ్రీసత్యసాయి, కడప జిల్లాలకు కొత్త మార్గం ఏర్పడుతుంది. కడప నుంచి బెంగళూరుకు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఎందుకో తెలియదు గానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

-కమ్మల సిద్దప్ప, కాయలవారిపల్లె, కాలువపల్లె పంచాయతీ

అత్యంత వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి



పాపాఘ్నిపై వంతెన నిర్మిస్తే అత్యంత వెనుకబడిన మారుమూల ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. రోడ్డుకు ఇరువైపులా కిలోమీటరు మేర తారు రోడ్డు వేస్తే చాలు కొత్త మార్గం ఏర్పడుతుంది. ఈ ప్రాంతం వారికి శ్రీసత్యసాయి, అన్నమయ్య, కడప జిల్లాలకు వెళ్లాలంటే దగ్గర దారి ఏర్పడుతుంది. వంతెన నిర్మిస్తారేమోనని ఏళ్ల తరబడిగా ఎదురు చూస్తున్నాం.

- పెద్దమౌలాసాహెబ్, కాలువపల్లె

బదిలీల సందిగ్ధతను తొలగించండి

నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు



మంత్రి మండిపల్లితో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ నేతలు

రాయచోటిటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల్లో నెలకొన్న సందిగ్ధతను వెంటనే తొలగించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన ఎన్‌టీఏ నేతలతో కలిసి రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో గాడి తప్పిన విద్యావ్యవస్థను సరైన గాడిలో పెట్టడానికి అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని తెలిపారు. విద్యా వ్యవస్థ, ఇటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇబ్బంది కలగకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు, పదోన్నతులపై ప్రతిష్టంబన నెలకొన్న దృష్ట్యా, ఉపాధ్యాయ సంఘాలు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అవకాశం ఉన్నంత వరకు ఉపాధ్యాయ సంఘా లు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి అందని ఆమోదయోగ్యంతోనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను త్వరలో ప్రభుత్వం విడుదల చేయనుందన్నారు. కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోషియేషన్ నాయకులు బచ్చల శ్రీనివాసులు, కులశేఖర్‌రెడ్డి, గోవిందు నాగరాజు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినీ వ్యాను, ద్విచక్ర వాహనం ఢీ



ప్రమాదం జరిగిన స్థలంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న పోలీసులు

ఓబులవారిపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి) : కడప-చెన్నై జాతీయ రహదారి మంగంపేట వద్ద శుక్రవారం రాత్రి మినీ ఐచర్ వాహనం, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే... నందలూరు మండలానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి అనే వ్యక్తి రైల్వేకోడూరు నుంచి నందలూరుకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రాజంపేట వైపు నుంచి వస్తున్న మినీలారీ ఢీకొంది. ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని 108 వాహనం ద్వారా రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అక్కడి నుంచి కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.

చికిత్స పొందుతూ రైతు మృతి



వెంకటరెడ్డి మృతదేహం

ములకలచెరువు, మే 17 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ యువ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...మండలంలోని చౌడసముద్రం పంచాయతీ చెట్లవారిపల్లెకు చెందిన వెంకటరెడ్డి (38) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇతనికి భార్య వెంకటరమణమ్మ, ఇద్దరు కుమార్తెలు సుస్మిత, అశ్విని, కుమారుడు చరణ్ ఉన్నారు. చాలా రోజులుగా వ్యవసాయం కోసం అప్పులు చేసి పంటలు చేతికిరాక మానసికంగా బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఈనెల 14వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన బంధువులు చికిత్సల నిమిత్తం 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా రైతు మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

మదనపల్లెలో భారీ వర్షం

- జలమయమైన రహదారులు
- ఆగిన విద్యుత్ సరఫరా
- ట్రాఫిక్‌కు అంతరాయం





బెంగళూరు బస్టాండులో నిలిచిన వర్షపునీరు - మార్కెట్‌వీధిలో వర్షపు జల్లుల దృశ్యం

మదనపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన వర్షం..అరగంటకుపైగా దంచికొట్టింది. దీంతో వాహనదారులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రహదారులు, కాలువలు పొంగిపొర్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ మండిపోయింది. ఎం వేడిమితో అల్లాడిపోయిన ప్రజలు..సాయంత్రం కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమై..చివరకు 6 గంటలకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో అక్కడక్కడా విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ భారీ వర్షంతో పైప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీరు బెంగళూరు బస్టాండు, చిత్తూరు బస్టాండు ఏరియాలను ముంచెత్తింది. గాంధీ రోడ్డు, అంబేడ్కర్‌సర్కిల్‌లో వర్షపునీరు చేరి చెరువును తలపించాయి. అలాగే గాంధీరోడ్డు, ఇందిరానగర్, నీరుగట్టువారిపల్లె, తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డివిజన్‌లోని ములకలచెరువు, తంబళ్లపల్లె, కురబలకోట, మదనపల్లె మండలంలోని బొమ్మనచెరువు, చీకలబైలు, కొత్తపల్లె, సీటీఎం ఏరియాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ములకలచెరువు, తంబళ్లపల్లె ఏరియాలలో సాయంత్రం నుంచే ఈదురుగాలులతో కూడిన తుంపర్లు పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో పాటు ఎండుతున్న పంటలకు ఉపశమనం కలిగినట్లయింది.



చిత్తూరు బస్టాండులో నిలిచిన వర్షపునీరు

పెన్నాలో ఇసుక అక్రమ తవ్వకాలు



పెన్నానదిలో ఇసుక రవాణాతో ఏర్పడ్డ గోతులు



ట్రాక్టర్లలో కడపకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న దృశ్యం

సిద్దవటం, మే 17 (ఆంధ్రజ్యోతి) : అక్రమార్కులకు ఇసుక కాసులు కురిపిస్తోంది. పెన్నానది నుంచి కొందరు అక్రమంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకున్నా డేగనవారిపల్లె, సిద్దవటం హైలెవల్ వంతెన సమీపాన మూలపల్లె క్రాస్, లింగంపల్లి, టక్కోలి గ్రామాల వద్ద నుంచి ప్రతినిత్యం ఇసుక అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసి ఒక్కో ట్రిప్పు 4 వేల రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక తవ్వకాల వల్ల రైతులు పొలాల వద్ద పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి బోర్లు బయటపడ్డాయి. ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ప్రస్తుతం వేసవిలో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారు. కొంతమంది పొలాలకు మట్టి తరలింపు పేరుతో స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ వద్ద అనుమతి పొంది పెన్నా నది ఒడ్డున పెద్ద పెద్ద యంత్రాలతో ఇసుక తరలిస్తున్నారని స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాపై మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సుబ్రమణ్యంను వివరణ కోరగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. పెన్నానది పరీవాహక ప్రాంతాల్లో జేసీబీ యంత్రంతో తవ్వకాలు చేపట్టకూడదని అక్రమ ఇసుక రవాణా అరికడతామని తెలిపారు.

21న డీఈవో కార్యాలయం ముట్టడి

యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి

పీలేరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు డీఈవో కార్యాలయ ముట్టడి ఈనెల 21వ తేదీ జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.సదాశివరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆయన పీలేరులో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల డిమాండ్లను పరిగణలోకి తీసుకోకుండా నియంత పోకడతో జీవో జారీ చేసిందని తెలిపారు. 21న బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి మండల శాఖ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ పోరాటం మన బడుల భవిష్యత్ కోసమేనన్న విషయం ఎవరూ మరువవద్దన్నారు. గత ప్రభుత్వం ఆరు విధానాల బడులను ప్రవేశపెడితే ఈ ప్రభుత్వం అవే విధానాలను అవలంభిస్తూ 9 రకాల బడులను ప్రవేశపెట్టిందని వాపోయారు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రపంచ బ్యాంక్ విధానాలను అమలు చేయడం శోచనీయం అన్నారు. సాకులు చెప్పి ఉద్యమానికి దూరంగా ఉంటే కొన్నాళ్లకు బడుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అందరు ఉపాధ్యాయులు పాల్గొని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు ఎస్.శివారెడ్డి పాల్గొన్నారు.

నిలువ ఉంచిన టపాసులు సీజ్

సుండుపల్లె, మే17 (ఆంధ్రజ్యోతి): అనధికారికంగా నిలువ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ దైవాదీనం తెలిపారు. మండల కేంద్రానికి సమీపంలోని వెంగమరాజుగారిపల్లె సమీపంలో సోమలరాజు రాఘవేంద్రరాజు సుమారు రూ.1.50 లక్షల విలువ గల టపాసులను ఒక గదిలో నిలువ ఉంచినట్లు సమాచారం రావడంతో సిబ్బందితో దాడి చేసి సీజ్ చేశామన్నారు. అనుమతులు లేకుండా ఈ టపాసులను నిలువ ఉంచడం చట్టరీత్యా నేరమని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, వీఆర్‌వో రమణ, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్టు

నిమ్మనపల్లి, మే 17 (ఆంధ్రజ్యోతి): దంపతులపై కోడి కత్తులతో దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి మండలం బోయకొండ పంచాయతీ యానాది కాలనీకి చెందిన దేవరకొండ యర్రప్ప (30), అక్కులప్ప, హనుమంతు అన్నదమ్ములు. తన భార్య శ్యామల (26)తో తమ్ముడు అక్కులప్ప వివాహేతర సంబంధం ఉందని అనుమానించిన యర్రప్ప తమ్ముడిని మందలించడంతో ఏడాది క్రితం అక్కులప్ప పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తన అన్న చావుకు యర్రప్ప, శ్యామల కారణమని భావించిన హనుమంతు పలుమార్లు వారితో గొడవపడ్డాడు. శుక్రవారం బండ్లపై పంచాయతీ దుర్గవారిపల్లిలో తన మిత్రులు అశోక్ (21), శివానంద్ (29)తో కలసి కోడికత్తులతో అన్న వదినపై దాడి చేసి పరారయ్యారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

రామసముద్రం, మే 17 (ఆంధ్రజ్యోతి): బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు... మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక ఈనెల 14న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష రాయడానికి రామసముద్రంకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధువులు, స్నేహితులను విచారించినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం బాలిక తల్లి స్వాతి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాజగోపురంపై పిడుగుపాటు



దెబ్బతిన్న విగ్రహాలు


పెద్దమండ్యం, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పాపేపల్లి నరసింహస్వామి ఆలయ రాజగోపురంపై శుక్రవారం రాత్రి పిడుగు పడింది. దీంతో గోపురంపై ఉన్న ప్రతిమలు కొద్దిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే ఈ రాజగోపురానికి కుంభాభిషేకం చేశారు. పిడుగుపాటు నేపథ్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు, వేద పండితులు వెల్లడించారు.

నేడు ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే

రాయచోటి (కలెక్టరేట్), మే 17 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా ఆదివారం రాయచోటిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుంచి డైట్ కళాశాల వరకు సాయంత్రం 6.30 గంటలకు సైలెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 1న అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోవడంతో పాటు ప్రతి సంవత్సరం మే నెల మూడవ ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు.

హెచ్‌వైవీ లేదా ఎయిడ్స్ వ్యాధితో ఎంతోమంది ప్రాణాలు, జీవితాలను కోల్పోయారని, వారి జ్ఞాపకార్థం, హెచ్ఐవీతో జీవిస్తున్న ప్రజలకు సహాయం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసి వారి సేవలను గుర్తించడం కోసం, సమాజంలో హెచ్ఐవీ వల్ల కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నిర్వహించుకుంటున్నామని తెలిపారు. రాయచోటిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డైట్ కళాశాల వరకు మేము గుర్తించుకుంటాం, మేము మాట్లాడతాం, మేము నడిపిస్తాం అనే థీమ్‌తో ఈ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ ఉంటుందని తెలిపారు.

నాటుసారా విక్రేతల అరెస్టు



పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

మదనపల్లె టౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ భీమలింగ కథనం మేరకు..నిమ్మనపల్లె మండలం బురుజుమాదిగపల్లెకు చెందిన రెడ్డెప్ప కుమారుడు రవి (46)ను అదుపులోకి తీసుకుని ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. దివిటివారిపల్లె వద్ద సారా విక్రయిస్తున్న చిన్నరెడ్డెప్ప (54)ను అదుపులోకి తీసుకుని 7 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు జబీవుల్లా, డోర్కాస్, హెచ్‌సీలు మహమ్మద్ అలీ, శ్రీనివాసులు, పీసీలు వెంకటేశ్, నాగరాజు, మధు, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కలసపాడు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐటీఐ కళాశాల సమీపంలో శనివారం సాయం త్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అవ్వ, మనువడు మృతి చెందారు. వివరాల్లోకెళితే... సింగరాయపల్లె గ్రామానికి చెందిన తలారి జస్వంత్ (14) అతని అవ్వ సారమ్మ (45) కలసపాడు నుంచి సింగరాయ పల్లెకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఎక్సెల్ వాహనంపై వెళ్తున్న అవ్వ, మనువడు అక్కడికక్కడే మృతిచెందారు. తమ గ్రామంలో జరిగే తిరుణాలకు సరుకులు తీసుకొని గ్రామానికి వస్తుండగా చెన్నుపల్లె నుంచి గొర్రెలు తీసుకొని వెళ్తున్న వాహనం ఢీకొంది. ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిమోతి తెలిపారు. ప్రమాద విషయం తెలిసి సంగరాయపల్లె గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

పిడుగు పడి ఒకరు...


మృతిచెందిన సుబ్బరామయ్య

చాపాడు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పల్లవోలు గ్రామం వద్ద పొలాల్లో పిడుగుపడి బాలాయపల్లె సుబ్బరమణయ్య (35) మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో గాలివాన కురిసింది. ఆ సమయంలో అతనికి కొద్దిదూరంలో పిడుగుపడి మృతిచెందినట్లు తెలిపారు. మేకలు, గేదెలు మేపుకునేందుకు పొలాల్లోకి వెళ్లగా ఈ సంఘటన జరిగింది. పిడుగు పడి అతని శరీరం నల్లగా మారింది. పిడుగు పడే సమయంలో అతనికి కొద్ది దూరంలో మరో ఇద్దరు మహిళలు ఉన్నారు. కానీ వారికి, గేదెలు, మేకలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. అతన్ని ప్రొద్దుటూరులోని జిల్లా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు ఆటోలో తీసుకుపోయారు. అతనికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. సుబ్బరమణయ్య మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గుర్తు తెలియని వృద్ధుడు...


మృతిచెందిన గుర్తుతెలియని వృద్ధుడు

పులివెందుల, మే 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఓ వైన్‌షాప్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందాడు. సీఐ చాంద్ బాష వివరాల మేరకు.. దాదాపు 68 ఏళ్లు కలిగిన వృద్ధుడు తీసేసిన బస్టాండ్ సమీపంలోని వైన్ షాపు వద్ద మద్యం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతిచెందాడు. ఇతని వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఈ వృద్ధుడు ఎవరన్నది గుర్తించలేక పోతున్నామన్నారు. ఇతని గుర్తింపు కోసం సోషల్ మీడియా ద్వారా మృతుడి ఫొటోలను పంపించామని తెలిపారు. ఎవరికైనా వృద్ధుడి సమాచారం తెలిస్తే అతని మృతదేహాన్ని తీసుకెళ్లవచ్చని ఆయన వివరించారు.

ట్రాక్టరు- ఆటో ఢీకొని మహిళ...

మైదుకూరురూరల్, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని లెక్కలవారిపల్లె సమీపంలో శనివారం తెల్లవారుజామున ట్రాక్టర్, ఆటో ఢీకొని నానుబాలపల్లెకు చెందిన పేర్నపాటి సుబ్బమ్మ (42) అనే మహిళ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి సమాచారం మేరకు.. నానుబాలపల్లె నుంచి నల్లపురెడ్డిపల్లెకు వ్యవసాయ కూలీలు ఆటోలో వెళుతుండగా లెక్కలవారిపల్లె సమీపంలో నల్లపురెడ్డిపల్లె నుంచి వనిపెంటకు వెళ్తున్న ట్రాక్టర్ ఢీకొనింది. ఈ ప్రమాదంలో మహిళ మృతి చెందగా, ఆరు మంది మహిళలకు గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

భర్త వేధింపులు తాళలేక..

ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యం

పులివెందుల, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రబల్లె గ్రామానికి చెందిన స్వాతి అనే మహిళ భర్త వేధింపులు తాళలేక తన ఇద్దరు కుమార్తెలతో శుక్రవారం రాత్రి అదృశ్యమైంది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చాంద్‌బాష తెలిపారు. స్వాతి భర్త దేవేంద్ర అనుక్షణం వేధిస్తుండేవాడని, ఈ వేధింపులు తాళలేక కుమార్తెలు శ్రావ్య, హరిణిలను తీసుకొని వెళ్లిపోయిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మహానాడు విజయవంతానికి సహకరించాలి


విలేకరులతో మాట్లాడుతున్న హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, మే 17 (ఆంధ్రజ్యోతి): మహానాడు విజయవంతం చేసేందుకు జిల్లాలో ప్రతిఒక్కరూ సహకరించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం కడప నగరం హరితవర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో మహానాడు జరగబోతోంద న్నారు. టీడీపీ 43 ఏళ్ల చరిత్రలో మొదటిసారిగా కడపలో నిర్వహించడం జిల్లా వాసులకే కాక రాయలసీమ వాసులకు గర్వకారణంగా భావిస్తున్నామని చెప్పారు. జిల్లాలో అందరం కలిసి మహానాడును విజయవంతం చేయాలని కోరారు.

మహానాడు విజయవంతమే అందరి లక్ష్యం

మహానాడు విజయవంతం చేయాలన్నదే ప్రతిఒక్కరి లక్ష్యమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ పిలుపునిచ్చారు. శనివారం కడప టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లు, కమిటీలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్‌రెడ్డి, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్దిక్‌లతో పాటు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు

న్యాయం చేయాలి : ఎస్టీఎఫ్


మాట్లాడుతున్న ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు

కడప ఎడ్యుకేషన్, మే 17 (ఆంధ్రజ్యోతి): స్టడీ లీవ్‌లో వెళ్లిన ఉపాధ్యాయుల స్థానాన్ని 8 సంవత్సరాలు పూర్తి కాకుండానే బదిలీలలో చూపించరాదని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కడప నగరం ఎస్టీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఓ నెంబర్ 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ వారికి ప్రభుత్వం కల్పించిన ఎడ్యుకేషన్ లీవ్ విత్ పే అలవెన్స్ కూడిన స్టడీ లీవ్‌కి వెళ్తే ఆ ఉపాధ్యాయుడు పనిచేసే స్థానాన్ని ఖాళీ చూపించడం సరి కాదన్నారు. ఇటీవల విడుదలైన బదిలీలు డ్రాఫ్ట్ చట్టంలో స్టడీ లీవ్‌పైన ఉన్నత విద్యలు అభ్యసించే ఉపాధ్యాయులు పాఠశాలలో అతని పోస్ట్ ఖాళీగా చూపుతున్నారన్నారు. దీని వల్ల ఆయా ఉపాధ్యాయులు స్టడీ లీవ్ పూర్తి చేసిన తర్వాత అతను ఎక్కడ ఉద్యోగం చేయాలన్నది అయోమయం పరిస్థితి ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో గౌరవాధ్యక్షుడు నాగరాజు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు శ్రీరాములు, రవిశంకర్, సలాం తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ భవనం... అధ్వానం

- బాత్రూంల నీటితో లీకేజీలు
- తడిసిపోతున్న మందులు
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది


ఫార్మసీ విభాగం భవనం కప్పు లీకేజీ అవుతున్న దృశ్యం, తడిచిన మందులు


కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): రోగులకు జబ్బులను నయం చేయడానికి మందులు అందించే గది జబ్బున పడింది. ఇదేమిటని ఆశ్చర్యపోతున్నారా..! కడప సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో ఫార్మసీ విభాగం భవనం చూస్తే పరిస్థితి అర్థమవుతుంది. వివరాల్లోకి వెళితే... నగర శివార్లలోని రిమ్స్ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందిస్తూ జబ్బులను నయం చేస్తుంటారు. కానీ అదే ఆసుపత్రికి జబ్బు చేస్తే పట్టించుకునే నాథుడే లేరు. దాదాపు 20 ఏళ్ల నుంచి సేవలు అందిస్తున్న ఆసుపత్రిలో సరైన నిర్వహణ లేక భవనాలు శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఫార్మసీ విభాగం భవనం అనేక చోట్ల లీకేజీలతో దర్శనమిస్తోంది. దీంతో రోగులకు జబ్బులను నయం చేయడానికి అందించే మందులు పనికిరాకుండా పోతున్నాయి. ఇక అత్యవసర సమయంలో రోగులకు వినియోగించే పరికరాలు సైతం పాడయ్యే పరిస్థితి ఉంది. దీంతో ఫార్మసి సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై ఫార్మసీ అధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతున్నా పట్టించుకునే వారే లేరు. ఇక కడప సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు మందు లిచ్చే ఫార్మసీ విభాగానికి ప్రత్యేక భవనం కూడా లేదు. పైపెచ్చు ఉన్న కాస్తోకూస్తో గదులను సైతం కాన్పులకు, గర్భిణీల ఓపీకి వినియోగించుకుంటున్నారు. దీంతో ఫార్మసీకి వచ్చే మందులు, ప్రతి రోజు వార్డుల నుంచి ఇండెంట్ తీసుకెళ్లే వారు, ఫార్మసీ సిబ్బందితో గందరగోళంగా ఉంటుంది. ఆసుపత్రులకు అన్ని విభాగాల వార్డులకు, సర్జరీలకు మందులిచ్చే ఫార్మసీ విభాగం ప్రత్యేక భవనం లేక, ఇరుకిరుకుగా, బాత్రూంల నుంచి వచ్చే నీటి లీకేజీలతో నిత్యం ఇబ్బందుల నడుమ రోగులకు సేవలందిస్తున్నారు. ఫార్మసీ విభాగానికి ప్రత్యేక భవనం కేటాయించే వరకు, ప్రస్తుతం ఉన్న గదికి మరమ్మతులకు చేపట్టాలని ఫార్మసీ సిబ్బంది కోరుకుంటున్నారు.

అధికారులకు తెలియజేశాం..

ఫార్మసీ భవనం ఇరుకిరుకుగా ఉంది. మందులను నిల్వ చేయడానికి స్థలం సరిపోవడం లేదు. పైగా భవనం పైకప్పునకు లీకేజీలు ఉండడంతో బాత్రూంల నుంచి వచ్చే నీళ్లతో మందులు తడుస్తున్నాయి. అధికారులకు పలుమార్లు తెలియజేశాం.

-గీతా, ఫార్మసిస్టు, సర్వజన ఆసుపత్రి, కడప

ముంబై రోబోటిక్ కీళ్ల మార్పిడి సదస్సుకు జహంగీర్ బాషా



ముంబై కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డాక్టర్ జహంగీర్‌బాషా

కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఎస్.జహంగీర్ బాషా ముంబైలో వెలిస్ రోబొటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ లేటెస్ట్ టెక్నాలజీ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. శిక్షణ పూర్తి చేసుకొని విజయవంతంగా ఆదివారం కడప నగరానికి తిరిగి రానున్నారు. ఈ సందర్భంగా శనివారం ముంబై నుంచి ఫోన్‌లో ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ముంబైలో జరిగిన కాన్ఫరెన్స్‌లో తాను కీళ్ల మార్పిడి టెక్నిక్‌ను ప్రదర్శించడం సంతోషంగా ఉందని, పలువురు సీనియర్ సర్జన్లు ప్రశంసించడం మరచిపోలేని అనుభూతినిచ్చిందన్నారు. ఇదే సదస్సులో కాలానుగుణంగా కొత్త సాంకేతికను అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. రోబో ద్వారా మోకాళ్ల కీళ్ల మార్పిడి రాయలసీమ ప్రాంత ప్రజానీకానికి అతి తక్కువ ధరకే చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ విధానం ద్వారా వందశాతం ఖచ్చితత్వంతో కూడిన మోకాళ్ల మార్పిడి సర్జరీలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా అతి తక్కువ కోత, వేగవంతమైన రికవరీ సమయం, చీము పట్టకుండా యాంటీబయాటిక్ కుట్లు వాడుతున్నామని తెలిపారు. స్టెయిన్ లెస్ స్టీల్ కోటెడ్, ల్యామినార్ ఎయిర్‌ఫ్లో ఆపరేషన్ థియేటర్లలో కేవలం అర గంటలోనే ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పటికప్పుడు ఆర్థోపెడిక్ విభాగంలోనూ, అలాగే కీళ్ల మార్పిడిలో లేటెస్ట్ టెక్నాలజీ ద్వారా సీమ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా ప్రపంచ మార్కెట్‌లోకి వస్తున్న అత్యాధునిక వైద్య పరికరాలను కూడా జేబీ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆయన వివరించారు. ఇదిలా ఉండగా, రాయలసీమలోనే మొట్టమొదటి అడ్వాన్స్‌డ్ లేటెస్ట్ రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జన్‌గా ఈయన ప్రసిద్ధిగాంచారు. రోబొటిక్ కీళ్ల మార్పిడి సర్జరీలను కడప నగరంలోని జేబీ హాస్పిటల్‌లో ఆయన విజయవంతంగా నిర్వహించారు. భారతదేశంలోని అతి కొద్దిమంది ప్రముఖ రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జన్లకు ముంబైలో నిర్వహించిన ఈ సదస్సుకు కడప నగరం నుంచి జహంగీర్ బాషా హాజరుకావడం పట్ల జేబీ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ అన్నారెడ్డి జయభారతి, జేబీ హాస్పిటల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమలోనే ప్రప్రథమంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబో అసిస్టెడ్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ప్రపంచంలోనే కీళ్లమార్పిడలో 40 ఏళ్ల అనుభవం కలిగిన జాన్సన్ అడ్ జాన్సన్ కంపెనీ చేత చేయబడిన అత్యాధునిక లేటెస్ట్ టెక్నాలజీ కలిగిన రోబో వెలిస్ రోబో అన్నారు. అంతేకాకుండా స్టేట్ ఆఫ్ ఆర్ట్, ఫాస్ట్‌ట్రాక్ కీళ్లమార్పిడి కలిగిన ఏకైక హాస్పిటల్‌గా పేరుగాంచింది.

అక్రమ నిర్మాణ పనులు కూల్చివేత


తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న తహసీల్దారు, పోలీసులు

వల్లూరు, మే 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తోళ్లగంగనపల్లె సమీపంలో సర్వే నెం.87 వాగు పొరంబోకులో కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణ పనులు చేశారని, వాటిని శనివారం తొలగించామని తహసీల్దారు శ్రీవాణి తెలిపారు. ఆమె వివరాల మేరకు.. పై సర్వే నెంబరులో వాగు పొరంబోకు, హైవే రోడ్డుకు దాదాపు పది సెంట్ల వరకు అక్రమంగా నిర్మాణ పనులను చేశారని, సదరు వ్యక్తికి రెవెన్యూ ద్వారా నోటీసులు కూడా అందించామన్నారు. అయితే ఎంతటికీ సమాధానం రాకపోవడంతో శనివారం ఈ అక్రమ కట్టడాన్ని తొలగించామని తహసీల్దారు తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ స్థలంలో కానీ వాగు పొరంబోకులో కానీ హైవే నిర్మాణం వద్ద పనులు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు హరి, స్థానిక వీఆర్వో అనంతరాజు, పంచాయతీ సర్వేయరు హైదర్‌అలీ పోలీసుల సమక్షంలో అక్రమ నిర్మాణాలు తొలగించారు.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి

కమలాపురంరూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణంలో మినీ మహానాడు కార్య క్రమం నిర్వహించారు. రాష్ట్ర అబ్జర్వర్ మనోహర్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తానరసింహారెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానాడు కార్యక్రమాన్ని మన నియోజకవర్గంలో నిర్వహించడం వల్ల మనందరిపై పెద్ద బాధ్యత ఉందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ముందుగా స్థానిక మూడు రోడ్ల కూడలి నందు టీడీపీ కార్యాలయం వరకు జాతీయ జెండాలు చేత బట్టుకుని ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు జవాన్లకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు, లోకేశ్ మనపై నమ్మకంతో పెద్దభారం పెట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, పాలకపక్షంలో ఉన్నా రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం మొదలు పెట్టినా కమలా పురంలో నిర్వహించి విజయవంతం చేశామని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలపై మహానాడులో సీఎం వివరిస్తారని తెలిపారు. ఇప్పటికే కమలాపురం నియోజకవర్గం అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని.. అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తహసీల్దార్లపై కేసులు నమోదు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

కడప సెవెన్‌రోడ్స్, మే 17 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదల నుంచి భూమిని కాజేసేందుకు వైసీపీ పక్కా ప్రణాళికతో ఫ్రీహోల్డ్ చట్టాన్ని తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితాలో ఉన్న భూముల ఫ్రీహోల్డ్‌లో అక్రమాలకు పాల్పడిన జిల్లాకు చెందిన తహసీల్దార్లను ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు.

ఒకరి చూపు.. మరొకరికి వెలుగు


కార్నియాలను సేకరిస్తున్న దృశ్యం

పులివెందులటౌన్, మే 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ వ్యక్తి నేత్రాలు దానం చేయడంతో మరొకరి జీవితంలో వెలుగులు నింపాయి. సగిలి బసిరెడ్డి (79) శనివారం మరణించడంతో ఆయన నేత్రాలను దానం చేసేందుకు వారి కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఈ క్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృతహస్తం సేవా సమితి వారికి సమాచారం అందించారు. ఈ సందర్భంగా టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని నివాసం వద్ద పార్థివదేహం నుంచి సేకరించిన కార్నియాలను మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, మృతుడి కుటుంబ సభ్యుల సమక్షంలో సేకరించి వాటిని హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా నేత్ర దానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, శశిధర రెడ్డిలకు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ, పుర ప్రముఖులు, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్ రెడ్డి, బంధువులు, సన్నిహితులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, BORRA GOPINATHA REDDY (Old Name) S/o Late B.Appi Reddy, residing at Getrallamitta Village, Nangaman galam Post, Gudipala Mandal,Chittoor Dist., AP., hereby declare that I have changed my name as BORRA GOPINATH REDDY (New Name) for all future purposes.
AJT- 4604

FLAT FOR SALE
తిరుపతి తాటితోపు దగ్గర జీవోస్ కాలనీలో అపార్ట్‌మెంట్ నందు 1750Sft లతో తూర్పు ముఖం గల 3Bhk ఫ్లాట్లు అమ్మకానికి కలదు. సంప్ర: 96523 24139
AJT- 199

FLAT FOR SALE
తిరుపతి పోస్టల్ కాలనీ 5వ క్రాసులో గల అపార్ట్‌మెంట్‌లో 1370, 1700 Sft లతో తూర్పు, పడమర ముఖం గల 2Bhk ,3Bhk ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 96665 65762
AJT- 198

WANTED
తిరుపతి, ప్రముఖ ఆఫీస్ నందు పనిచేయుటకు స్త్రీలు కావలెను. అర్హత 10th క్లాస్ ఆ పైన ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎయిర్ బైపాస్ రోడ్డు. ఆకర్షణీయమైన జీతం సంప్ర. : 97031 44467, 97031 44468.
AJT - 239859

PLOT FOR SALE
తిరుపతి బస్టాండుకు 7Kms, రైల్వే స్టేషన్‌కు 8Kms, దూరంలో మంగళం లోని TUDA Plots లో 40 అడుగుల రోడ్డుకి తూర్పు ముఖము కలిగి చుట్టూ ఇళ్ల మధ్యన 75 అంకణముల Plot అమ్మబడును. Ph. 98668 58628.
AJG-2097

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237552

CHANGE OF NAME
I, Nasyam Mohammad Jaheer Basha, S/o Nasyam Mohammad Jamal Saheb,residing at no-2/256, Nasyam street, Nandyal m&DT, A.P. I was changed my name as Nasyam mohammed Zaheer Basha.
AJT- 1247

ఇల్లు అమ్మబడును
కె.ఆదినారాయణ ఫోన్‌నెం: 9490842149 ఉత్తరం నుండి దక్షిణం 34 అడుగులు, తూర్పు నుండి పడమర 33 అడుగులు. డోర్ నెం: 14-16 కృష్ణరెడ్డి నగర్, 1st Cross , ఆటోనగర్, తిరుపతి. North Facing.
AJT- 1241

LEASE/ RENT
వెంకటగిరి,బంగారుపేట జంగాలపల్లి వద్ద నూతనం గా నిర్మిస్తున్న శ్రీసిద్ధిబుద్ధి మహాగణపతి ఆలయము వద్ద నూతన భవనంలో ప్రాథమిక పాఠశాల నడపదల్చుకున్న వారు సంప్రదించగలరు. స్కూలుకు అన్ని వసతులు కల్పించబడును.సెల్:98480 43689
AJT- 1242

COMPUTER EDUCATION
FREE Courses: DCA, DTP, MS-OFFICE (Lab Fee Only), PAID Courses: DCA, PGDCA, DTP, TALLY, MS-OFFICE, C, C++, JAVA, PYTHON, Spoken English Etc. Cont : SSCT, 663, Bhavani Nagar, Tirupati, 9440706077.
AJT-1161

COMPUTERS / LAPTOPS
కొత్త కంప్యూటర్లు i3/ i5/ i7 తక్కువ ధరలకు 1 సం॥ వారంటీతో, సెకండ్స్ కంప్యూటర్లు 6వేల నుండి, సెకండ్స్ ల్యాప్‌టాప్స్ 9 వేల నుండి 25వేల వరకు 3నెలల వారెంటీతో కలవు. పాతవి అప్‌గ్రేడ్, ఎక్చేంజ్, సర్వీసింగ్ చేయబడును. ప్రయివేటు స్కూల్స్, కాలేజీలకు, ఆఫీసులకు బల్క్‌గా తక్కువ ధరలకు ఇవ్వబడును. (50% ఇన్‌స్టాల్‌మెంట్స్). వివరాలకు సంప్ర: S.V. కంప్యూటర్స్- TPT, 83318 57429
AJT -1207

WANTED
Wanted teachers for Primary, Higher Classes all subjects Inter & Degree Candidates also. Salary 10k_15k. Mangalam, Tirupati. Cont: 93980 81895.
AJT-239854

PLOTS FOR SALE
ఎర్రచందనం చెట్లతో రిజిస్ట్రేషన్! ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్లు అతి తక్కువ ధరకే. డైరెక్ట్ ఓనర్. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 95027 74175/79959 92114
AJT-1244

WANTED
Wanted Front Office Manager, Account Manager, Room Boys, Hotel Sunil Krishna, Old Tiruchanoor Road, Tirupati, Cell: 80999 80999, 88866 02345
AJT-215565

CHANGE OF SUR NAME
I, NAGURI BABJAN S/o NAGURI IBRAHIM SAB (Old Name), D.No.Flat No 305, Venkataramana Towers, Chenna Reddy Colony,Tirupathi & Dist., A.P. India, I have Changed my Name to NAGURU BABJAN S/o NAGURI IBRAHIM SAB(New Name) Hence forth, I will be known as NAGURU BABJAN (New Name) S/o NAGURI IBRAHIM SAB
AJT- 1245

WANTED
తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు GNM/ ANM నర్సులు, 10th & INTER చదివిన స్టాఫ్(Female) కావలెను. సంప్ర: 94404 69718, 99631 39841
AJT- 1246

PLOT FOR SALE
తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా తుడా ఫైనల్ అప్రూవ్డ్ సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును నేరుగా సంప్ర 8096783848.
AJT - 1240

LEASE/ RENT
COMMERCIAL BUILDING for Lease/ Rent 6426 Sq.Ft.. Near Ramanuja Circle, Tirupati. Cell: 98850 85025
AJT - 1219

FLAT FOR RENT
No.109, First Floor, 3 BHK, Padmavathi Nilayam, Narayana puram, near Padmavathi Kalyanam, Tirupati. Con: 83098 27004
AJT -1164

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200879

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటి



పీలేరు: బీట్ ద హీట్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు



కలికిరిలో మానవహారంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు



బి.కొత్తకోట: చలివేంద్రం ప్రారంభిస్తున్న నగర పంచాయతీ కమిషనర్ జీవీ పల్లవి తదితరులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ముమ్మరంగా స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర

పీలేరు రూరల్, మే 17 (ఆంధ్రజ్యోతి): వాతావరణ సమతుల్యతను కాపాడడంలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని పీలేరు ఎంపీడీవో శివశంకర్ తెలిపారు. శనివారం పీలేరు పట్టణంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బీట్ ద హీట్ నినాదంతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ సూర్యుడు ఉగ్రరూపం దాలుస్తుండడంతో వేడి ధాటికి జనం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని, దీని నుంచి ప్రజలను రక్షించుకోవడం కోసం విరివిగా మొక్కలు నాటి సంరక్షించుకోవాలని పిలుపు నిచ్చారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల అవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటితే కొంత మేరకైనా వాతావరణ సమతుల్యతను కాపాడిన వారమౌతామన్నారు. జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటుతోపాటు, వేడిని ఎదుర్కొనడం కోసం ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పీలేరు గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకూ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పంచాయతీ కార్మికులు, ఆశ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి బీట్ ద హీట్ ప్రతిజ్ఞ చేయించారు. పీలేరు మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో సచివాలయ కార్యదర్శుల ఆధ్వర్యంలో బీట్ ద హీట్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్, ఈఓ గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపల్లె మండలం గ్యారంపల్లె పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యారంపల్లె హైస్కూల్ నుంచి పంచాయతీ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఇందులో బీట్ ద హీట్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. గ్యారంపల్లె కస్పాలో పశువుల తొట్టెలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేష్, ఎంపీడీవో జీ. సుధాకర్, తహసీల్దార్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండ: స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండులో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కలకడ: బాలయ్యగారిపల్లె, కలకడ పంచాయతీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి, పక్షులకు మట్టి పాత్రల్లో నీటి వసతి కల్పించాలన్నారు. వైద్యశిబిరం నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విశ్వనాథ్, ఫ్యారీజాన్, కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దమండ్యం: మండల అధికారులు, వైద్య, వెలుగు, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు ర్యాలీ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్‌రావు, డాక్టర్లు ఇమ్మానుయేల్, మహబూబ్‌బాష, ఏపీఎం నరసింహులు, ఏపీవో సురేంద్రరెడ్డి, ఆర్‌డబ్లూఎస్ ఏఈ అశోక్, సీహెచ్‌వో కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు సుబ్రమణ్యం, జనార్ధన, కూటమి నేతలు నార గంగాధర, మహేశ్వర, రఘునాధరెడ్డి, పవన్, ఎంఆర్పీఎస్ మహిళ నేత జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలికిరి : పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వైద్య శాఖ ఉద్యోగులతో కలిసి మండల పరిషత్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అధికారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీబీ రోడ్డులో మానవ హారం ఏర్పాటు చేశారు. మరో వైపు సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, డిప్యూటీ ఎంపీడీవో మహ్మద్ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె : మండల కేంద్రంలోని బృందావనం వద్ద సర్పంచ్ నీలూఫర్, ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి , కార్యదర్శి రామకృష్ణ, కూటమి నాయకులు మొక్కలు నాటారు. మండల వ్యాప్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. కోసువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి అనుపమ, మునికుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, బీసీ నాయకుడు చంద్రశేఖర్, ఏపీవో అంజినప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

వాల్మీకిపురం: స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిం చారు. స్థానిక వైద్యులు, టీడీపీ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రమౌళి, మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఆస్పత్రి కమిటీ కన్వీనర్ పీవీ నారాయణ, వీవో రవీంద్రనాథ్, సూపరింటెండెంట్ రవికుమార్, డాక్టర్లు సోని, ఆసీఫ్, శివాణి, హర్షిత, మమత, టీడీపీ నాయకులు కోసూరి రమేష్, రాజేంద్రాచారి, మురళి, ఆదినారాయణ, రాజగోపాల్, గోవిందు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బి.కొత్తకోట : నగర పంచాయతీ కార్యాలయం నుంచి జ్యోతి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. నగర పంచాయతీ కమిషనర్ పల్లవి మాట్లాడుతూపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



చిప్పిలిలో బోరుమోటారును పూజ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం మండలంలోని పొన్నేటిపాళెం పంచాయతీ చిప్పిలి గ్రామంలో బోరును, మోటార్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ అర్హులైన వారికి కొత్త రేషన్‌కారులు, హౌసింగ్ పథకం కింద ఇళ్ల స్థలా లు మంజూరు చేస్తున్నామన్నారు. హౌసింగ్ కాలనీలో మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అనంతరం పట్టణంలోని సంతగేటు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. కోళ్లబైలు పంచాయతీ దిగువపల్లెకు చెందిన రామిరెడ్డికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పం పిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం బసినికొండ గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే అక్కడి సిబ్బంది పనివేళల్లోనే ఇంటిక వెళ్లిపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఉగ్రవాదుల అంతమే భారత్ సంకల్పం



తిరంగా ర్యాలీలో జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మే 17 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సింధూర్‌లో పోరాడిన రక్షణదళాలకు దేశం మొత్తం సెల్యూట్ కొడుతోందని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరి పల్లి జయచంద్రా రెడ్డి తెలిపారు. శనివారం ములకలచెరువులో ఆయన ఆధ్వర్యంలో స్థానిక పెట్రోల్ బంకు నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా బస్టాండు సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించి బస్టాండు సర్కిల్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదుల అంతమే మన సంకల్పమన్నారు. ఉగ్రవాదులపై మన రక్షణ దళాలు చేసిన పోరాటానికి అదంరూ అండగా నిలబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ రషీద్‌ఖాన్, ఎంపీడీవో హరినారాయణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతుల సాయినాథ్, టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కేవీ రమణ, బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ సెల్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు జయరామిరెడ్డి, శ్రీ శారదా స్కూల్ కరెస్పాండెంట్ సనత్‌కుమార్, పీటీఎం మాజీ సర్పంచ్ రియాసత్ అలీఖాన్, నాయకులు సుబ్బనాయుడు, శ్రీనివాసులు, సికిందర్‌లతోపాటు మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక బాధ్యత అలవరచుకోవాలి



ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న మాజీ ఎంపీ మధు

మదనపల్లె టౌన్, మే 17(ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో విద్యార్థులు సామాజిక బాధ్యత, విలువలపై అవగాహన పెంచుకోవాలని మాజీ ఎంపీ పి.మధు సూచించారు. శనివారం స్థానిక ప్రైవేటు కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలన్నారు. కేంద్రప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచి, రిజర్వేషన్లను తుంగలో తొక్కిందన్నారు. విద్యారంగాన్ని కాపాడుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల లను నిర్వీర్యం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సోమశేఖర్, సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రసన్నకుమార్, అశోక్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రమణ, రైతు సంఘం నాయకుడు శ్రీనివాస్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల కళాశాల ఏర్పాటు చేయాలి



తనిఖీ చేస్తున్న రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ సూపరింటెండెంట్ మధు

వాల్మీకిపురం, మే 17(ఆంధ్రజ్యోతి): మండలంలో ముస్లిం బాలికలకు గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని స్థానిక మైనార్టీ నాయకులు శనివారం నగిరిపల్లెలో ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల మాత్రమే ఉండడంతో బాలికలు పైచదువుల నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో అంతంత మాత్రమే ఆర్థిక స్తోమత ఉన్న బాలికలు ఇంటర్ తర్వాత చదువు ఆపేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత ఇంటర్మీడియట్ కళాశాలను డిగ్రీ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు టీడీపీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్‌బాషా, కలికిరి మండల టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, వాల్మీకిపురం అధ్యక్షుడు కువైట్ సయ్యద్‌బాషా, నాయకులు మొహ్మద్ ఆలీ, కువైట్ బాబు, సాదిక్, మెకానిక్ చాను, యూసుఫ్, జాఫర్, హనీఫ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాను రూపు మాపాలి

వాల్మీకిపురం, మే 17(ఆంధ్రజ్యోతి): నాటుసారా తయారీ, విక్రయాలు రూపుమాపేందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధు ఆదేశిం చారు. శనివారం ఆయన వాల్మీకిపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నవోదయం 2.0ను విజయవంతం చేయాలన్నారు. టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాసమూర్తి, స్థానిక సీఐ లత, ఎస్ఐ సుభా షిణి, సిబ్బంది పాల్గొన్నారు.

ములకలచెరువు ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

ములకలచెరువు, మే 17(ఆంధ్రజ్యోతి): మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. ములకలచెరువులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పాలగిరి గౌరీ శంకర్, అధ్యక్షుడిగా పఠాన్ ముస్తఫా, ఉపాధ్యక్షు డిగా బత్తుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా విజయ్‌కుమార్, కోశాధికారిగా ప్రతాప్‌కుమార్ ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

రేపు పీలేరులో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

పీలేరు, మే 17(ఆంధ్రజ్యోతి): మహానాడు నేపథ్యంలో సోమవారం పీలేరు నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీలేరు-తిరుపతి మార్గంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ, పట్టణ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

పోలేరమ్మకు దీలు, బోనాలు

గుర్రంకొండ, మే 17(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కొత్తపేటలో వెలసిన పోలేరమ్మకు మహిళలు దీలు బోనాలను సమర్పించారు. అమ్మవారి జాతర సందర్భంగా రెండవ రోజు పంచాయతీ పరిధిలోని దౌలత్‌ఖాన్‌పల్లె గ్రామస్థులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అర్చన, పంచామృతాభిషేకం, పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి దీలు బోనాలను సమర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మదనపల్లె అర్బన్, మే 17(ఆంధ్రజ్యోతి): ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరు గాయాల పాలయ్యారు. తాలూకా పోలీసుల కథనం మేరకు మదనపల్లె మండలం, సీటీఎం సమీపంలో వెళుతున్న ఆటోను వెనుక నుంచి ట్రాక్టర్ ఢీ కొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న సీటీఎం గ్రామం నేతాజీ కాలనీకి చెందిన రఘునాథ రెడ్డి కాలు విరిగిపోగా రమణమ్మ అనే మహిళ గాయపడింది. రఘునాథరెడ్డిని మదనపల్లె జిల్లా ప్రభుత్వఆస్పత్రికి తరలించగా, తిరుపతికి రెఫర్ చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

కవి గొల్లాపిన్ని కన్నుమూత



(ఫైల్ ఫొటో)

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మే 17 (ఆంధ్రజ్యోతి): కవి గొల్లాపిన్ని సుబ్రమణ్యశర్మ (79) కన్నుమూశారు. చిత్తూరు జిల్లా సదుం ఈయన స్వగ్రామం. తిరుపతిలోని కొర్లగుంటలో నివాస ముంటోన్న ఈయన శనివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆర్టీసీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి 2010లో రిటైరయ్యారు. కవితాసుమాలు, పువ్వులు నవ్వులు, బాలల తాత, పక్షులం, విజయానికి ముప్పై రహస్యాలు, కల్హార్ మహాలక్ష్మి చరిత్ర వంటి పుస్తకాలు వెలువరించారు. తిరుపతిలో జరిగే కవి సమ్మేళనాల్లో స్వీయ కవితలను లయాత్మకంగా చదివేవారు. గొల్లాపిన్నికి భార్య ఉషాకిరణ్, కుమార్తె సౌజన్య (అమెరికా), తనయుడు కిషోర్‌కుమార్ (బెంగళూరు) లో ఉన్నారు. సుబ్రమణ్యశర్మ అంత్యక్రియలు సోమవారం ఉదయం 10 గంటలకు ఆయన అత్తగారి ఊరైన అన్నమయ్య జిల్లా పీలేరు సమీపంలోని దొడ్డిపల్లె పంచాయతీ శివరామపురంలో నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కవి గొల్లాపిన్ని మృతి పట్ల తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాకం నాగరాజ, మన్నవ గంగాధరప్రసాద్, సాహిత్యవేత్తలు ఆముదాల మురళి, శైలకుమార్, కృష్ణవేణి, యువశ్రీ మురళి, నాదెండ్ల శ్రీమన్నారాయణ, పేరూరు బాలసుబ్రమణ్యం, సింగార బాలమురళీకృష్ణ సంతాపం తెలిపారు. గొల్లాపిన్ని మృతి జిల్లా సాహిత్య రంగానికి తీరని లోటని వారు పేర్కొన్నారు.

కేవీపల్లె వాసికి కెమిస్ట్రీలో డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న కృష్ణమూర్తి

పీలేరు, మే 17(ఆంధ్రజ్యోతి): కేవీపల్లె మండలం జి.కొత్తపల్లె పంచాయతీ జి.కురవపల్లెకు చెందిన మంచూరి కృష్ణమూర్తికి జేఎన్‌యూటీఏ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. జేఎన్‌టీయూఏ ఓటీపీ ఆర్‌ఐ ప్రొఫెసర్ జీవీ సుబ్బారెడ్డి మార్గదర్శకంలో 'ఎల్‌సీ-ఎంఎస్/ఎంఎస్ టెక్నిక్ ఉపయోగించి మూడు డ్రగ్స్‌లో జీనోటాక్సిక్ ఇంప్యూరిటీల పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, పరిమాణీకరణ' అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. అనంతపురంలో శనివారం నిర్వహించిన 14వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ హెచ్.సుదర్శన్ రావు కృష్ణమూర్తికి డాక్టరేట్ అందజేశారు.

నేడు గంగజాతర

వాల్మీకిపురం, మే 17(ఆంధ్రజ్యోతి): నల్లవీర గంగా భవాని జాతర సందర్భంగా శనివారం ఉ దయం మహిళలు అమ్మవారికి దీలు, బోనాలు సమర్పించారు. పట్టణ సమీపంలోని గొల్లపల్లెలో, బైపాస్ గంగమ్మఆలయం వద్ద కూడా జాతర చేశారు.

కోటమిట్ట ఆంజనేయస్వామికి పూజలు

కలకడ, మే 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రకోటపల్లి కోటమిట్ట ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. స్వామివారిని పూలు, తమలపాకులతో అలంకరించారు. గ్రామస్థులు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

రెండేళ్లలో ఇంటింటికీ కొళాయి నీరు

- ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, మే 17 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ నేరుగా తాగునీరు సరఫరా చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సూచించారు. జల జీవన్ మిషన్‌లో భాగంగా తంబళ్ళపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో తాగునీటి పథకాలకు రూ.2370 కోట్లు మంజూరు కాగా, దీనికి సంబంధించిన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సంబంధిత ఇంజనీర్లతో శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ మండలం మామిళ్ళవారిపల్లె వద్ద 1400 కిలో లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, దానికి సమీపంలో 650 కిలో లీటర్ల సామర్థ్యంతో గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేసి. గండికోట రిజర్వాయర్ వాటర్ గ్రిడ్ నుంచి జలాలు తరలించనున్నారు. అక్కడి నుంచి పీలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ కొళాయిలతో తాగునీరు అందించనున్నారు. ఈ నేపథ్యంలో నగరిపల్లెలో తాగునీటి సరఫరా శాఖ ఇంజనీర్లతో ఎమ్మెల్యే సమీక్షించారు. ఝరికోన నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఉపరితల ట్యాంకులు, పైపులైన్లు, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను జేజేఎం పథకానికి అనుసంధానించి గండికోట నీటినే సరఫరా చేయాలని సూచించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటికే 794 ఉపరితల ట్యాంకులుండగా, కొత్తగా రూ.14.23 కోట్లతో 107 ఉపరితల ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటితోపాటు కలికిరి మండలంలో 7, కలకడలో 5, కేవీ పల్లెలో 21, పీలేరులో 26, వాల్మీకిపురంలో 12 ట్యాంకులను అదనంగా నిర్మించాలని సూచించారు. దీంతో మొత్తం 988 ఉపరితల ట్యాంకులు ఏర్పాటవుతాయన్నారు. ఇక ఝరికోన ప్రాజెక్టుకు సంబంధించి పైపులైన్లు, జంక్షన్లు తదితరాలు పూర్తిగా పాడయ్యాయని, వాటిని కూలంకషంగా పరిశీలించి జేజేఎంకు అనుసంధించాలని ఆదేశించారు. మొత్తం మీద ఆరు మండలాల్లో 842 కిలో మీటర్ల మేర హెడీపీఏ పైపులైన్లు, 214 మీటర్ల ఇనుప పైపులైన్లు ఏర్పాటు చేయాల్సి ఉందని ఇంజనీర్లు విశదీకరించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రసన్నకుమార్, మదనపల్లె ఈఈ రషీద్ ఖాన్, క్వాలిటీ డీఈఈ జయచంద్ర, మదనపల్లె, వాయల్పాడు, పీలేరు డీఈఈలు రెడ్డెప్ప, శైలేంద్ర, చిన్నరెడ్డెప్ప, ఆరు మండలాలకు చెందిన ఏఈఈలు వేణుగోపాల్ రెడ్డి, ఇరగన్న, లాల్‌స్వామి, నాగరాజు నాయక్, మధుసూదన్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

గుర్రంకొండ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మందికి శనివారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కలికిరిలోని తన స్వగృహంలో శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తలకు, నాయకులు, ప్రజలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లుట్ల మురళీ, చలమారెడ్డి, సుంకర శేఖర్, సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్ అభివృద్ధికి కృషి

- కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి



పనభాక లక్ష్మిని కలసిన కోపూరి మల్లికార్జుననాయుడు

మదనపల్లె, మే 17(ఆంధ్రజ్యోతి): హార్సిలీ హిల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ పాలకమండలి సభ్యురాలు పనభాక లక్ష్మి తెలిపారు. ఆంధ్రా ఊటీగా పేరొందిన హార్సిలీహిల్స్‌కు రెండురోజుల బస నిమిత్తం కుటుంబంతో కలసి శనివారం విచ్చేశారు. తంబళ్లపల్లె టీడీపీ సమన్వయకర్త కోపూరి మల్లికార్జున నాయుడు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె.. మదన పల్లె, తంబళ్లపల్లె రాజకీయ పరిస్థితులు, హార్సిలీ హిల్స్ చరిత్రను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడి వాతావరణం చాలా బాగుందని, అయితే ఇక్కడి పరిస్థితులకు అనుగుణంగా టూరిజం అభివృద్ధి చెందలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు.

కేవీపల్లెలో యల్లమ్మ జాతర సందడి ప్రారంభం

- స్వగ్రామాలకు చేరుకుంటున్న ప్రజలు
- గ్రామీణులతో కిటకిటలాడుతున్న దుకాణాలు





జాతరకు ముస్తాబైన గర్నిమిట్ట యల్లమ్మ ఆలయం (ఇన్‌సర్ట్) ఆలయంలో పూజలందుకుంటున్న యల్లమ్మ

పీలేరు, మే 17(ఆంధ్రజ్యోతి): గర్నిమిట్ట యల్లమ్మ జాతర సందర్భంగా ఆదివారం కేవీపల్లె, గర్నిమిట్ట తదితర గ్రామాల్లో సందడి నెలకొంది. గ్రామీణులు తరలి రావడంతో ఆదివారం గర్నిమిట్టలోని దుకాణాలు కిటకిటలాడాయి.

మూడు శతాబ్దాలుగా అమ్మవారి సేవలో..

గర్నిమిట్ట యల్లమ్మ అమ్మవారికి కేవీపల్లెకు చెందిన 'గుడి' వంశస్థులు మూడు శతాబ్దాలుగా సేవలందిస్తున్నారు. ఆలయం ఆవిర్భవించినప్పటి నుంచి యాదవులైన ఆ వంశస్థులు పూజారులుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గుడి వెంకటరమణ, గుడి పెద్ద శ్రీనివాసులు, గుడి చిన్న శ్రీనివాసులు కుటుంబాల వారు పూజారులుగా ఉన్నారు. ఆదివారం వారు ఆలయంలో సమావేశమై జాతర ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయంలో మూలమూర్తులతోపాటు, ఉత్సవ మూర్తులు ప్రతిరోజూ దూపదీప నైవేద్యాలు అందుకుంటున్నా, సాధారణ రోజుల్లో ఉత్సవ మూర్తులను 'గుడి' వంశస్థులు తమ ఇళ్లలో భద్రపరుస్తారు. ప్రతి ఆదివారం ఊరేగింపుగా తమ ఇంటి నుంచి ఆలయానికి చేర్చి సాయంత్రం వరకు పూజలు చేసి తిరిగి ఇంటికి తీసుకెళ్లే ఆచారం ఈ ఆలయ ప్రత్యేకత. అంతే కాకుండా ఆలయ అవసరాలకు అనుగుణంగా కుమ్మరి, మాదిగ, చాకలి, బెస్త, నాయీబ్రాహ్మణ కులస్థులు వంశపారంపర్యంగా అమ్మవారికి సేవలందిస్తున్నారు

వనం నాయునివారిదే.. తొలి పూజ

యల్లమ్మ జాతరలో తొలిపూజ గర్నిమిట్ట సమీపంలో ఉన్న చింతమాకులపల్లెకు చెందిన వనం నాయుని వారు నిర్వహిస్తారని ఆలయ పూజారులు తెలిపారు. చింతమాకులపల్లె నుంచి వనం నాయునివారు సామూహికంగా తరలి వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించిన తరువాతనే ఇతరులకు అమ్మవారి దర్శనం ఉంటుందని వారు తెలిపారు. ఆ సంప్రదాయాన్ని వనం వంశీయు లు కూడా నేటికీ కొనసాగిస్తున్నారని వారు తెలిపారు.

గర్నిమిట్టలో సందడి

ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే యల్లమ్మ జాతర కోసం కేవీపల్లె మండల ప్రజలు సమాయత్తమయ్యారు. దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యులను ఇళ్లకు పిలిపించుకుని జాతర కోసం కావాల్సిన సామగ్రిని కొనుగోలు చేసేందుకు చాలా మంది ఆదివారం కేవీపల్లె, గర్నిమిట్టకు చేరుకున్నారు. గర్నిమిట్టలోని వస్త్ర దుకాణాలు, నిత్యావసర సరుకుల దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. జాతరలో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలో భక్తుల జాగరణ, దేవరెద్దులు, నాణేల ప్రదర్శన ఉంటుందని ఆలయ కమిటీ చైర్మన్ సురేశ్ రెడ్డి తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా మట్లంపల్లి గ్రామం, కంభంవారిపల్లె మండలం, అన్నమయ్య జిల్లాలోని సర్వే నం.లు 3/1, 3/2, ఎ.15.30 సెంట్లు, 5/1, 5/2- ఎ.9.14 మరియు 6- ఎ.8.20 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ.32.64 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తుకు దిగువ యజమానుల నుండి నా క్లయింట్ కొనుగోలు చేయదానికి ఉద్దేశిస్తున్నారు. **1. సర్వే నం.6- ఎ.8.20 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తు:-** ఎ. శ్రీ వి. అరవింద బాబు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ వై. నాగేంద్ర యొక్క ఎ.1.90 సెంట్ల విస్తీర్ణం. సి. శ్రీ గుల్షన్ కుమార్ చావ్లా యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ పి. వీరస్వామి యొక్క ఎ.2.30 సెంట్ల విస్తీర్ణం. ఇ. శ్రీ ఎం. ఆదిత్య యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. **2. సర్వే నం. 5/1, 5/2, ఎ.9.14 సెంట్ల వ్యవసాయభూమి యావత్తు :-** ఎ. శ్రీ పి.వీరస్వామి యొక్క ఎ.0.15 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ బి.నాగరమేష్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. సి. శ్రీ చక్రవర్తి వి.పి.ఎస్. యొక్క ఎ.2.99 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ ఎం.వెంకట్ సుందర్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. ఇ.శ్రీ ఎం. ధర్మేంద్ర యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. **3. సర్వే నెం. 3/1, 3/2, ఎ.15.30 సెంట్ల వ్యవసాయ భూమి యావత్తు :-** ఎ.శ్రీ రాంబాబు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. బి. శ్రీ బి.అరవింద్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. సి.శ్రీ పిఎస్ఎస్ సందీప్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. డి. శ్రీ బి.సూర్యప్రకాష్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఇ. శ్రీ కె.వెంకటేశ్వర్లు యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఎఫ్. శ్రీ కె.శివ కుమార్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. జి. శ్రీ ఎం.వి.శ్రీనివాస ప్రసాద్ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. హెచ్. శ్రీ బి. నాగ రమేష్ యొక్క ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం. ఐ.శ్రీ టి.అనంతరావు యొక్క ఎ.4.00 సెంట్ల విస్తీర్ణం. జె. శ్రీ కె. సత్యశ్రీష్ణ యొక్క ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం. కె. శ్రీ ఎం. ఉషశ్రీ యొక్క ఎ.0.30 సెంట్ల విస్తీర్ణం.

పై విషయానికి సంబంధించి ఎవరికైనా ఏదైనా అభ్యంతరం లేదా క్లెయిమ్‌లు ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలో రాతపూర్వకంగా ఆక్షేపణలు మరియు అన్ని సంబంధిత దాక్యుమెంట్లతో దిగువ సంతకం దారును సంప్రదించగలరు. ఒకవేళ ఎటువంటి ఆక్షేపణ స్వీకరించబడని ఎడల ఎటువంటి క్లెయిమ్ లేదని భావించ బడుతుంది మరియు ఆ తరువాత చేసిన ఏదైనా క్లెయిమ్ పరిగణించబడదు. తదను గుణంగా నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ కొరకు కొనసాగుతారు.

సం/- వై. స్పందన్ రెడ్డి, అడ్వకేట్
ప్లాట్ నం.202, మోటేపల్లి రెసిడెన్సీ, సాయినాథ్ కాలనీ, ఇన్నర్ రింగ్‌రోడ్, గోరంట్ల, గుంటూరు,
మొబైల్: 9885645393, ఇ మెయిల్ ఐడీ : yslegalauditor@gmail.com